కండ పుష్టికరము
ఆనందసుధ
సమస్తవ్యాధి హరము.
డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తి
అండ్ సన్సు,
రాజమండ్రి. (M.S.M.Ry.)

ఆంధ్రపత్రిక.

SOOTHING & REFRESHING Kalapi BORATED TALCUM POWDER
KALAPI INDUSTRIES, BOMBAY 2

The Andhra Patrika, Madras. } Regd. No. 1118. Vol 32. MONDAY. 10th December, 1945. No. 269 వెల ఒకఅణా { Founder : K. Nageswara Rao.

పర్షియాలో క్రాంతికారుల ప్రాబల్యం

టెహరాన్ ప్రభుత్వం బలహీనమై పోతున్నది

పార్లమెంట్‌లో హెచ్చుమందిసభ్యులు సోవియట్‌రష్యా అనుకూలురు

టెహరాను, డిసెంబరు 8: పర్షియాలో తిరుగుబాటు జేయుచున్న డెమొక్రాటిక్ పార్టీవారు యీ మధ్య వారం రోజులు విశేషంగా విజృంభించలేదుకాని నేడు తిరిగి పురోగమనం సాగించారు. టాబ్రిజుకు తూర్పుగా పడమరగా విజృంభించారు.

ఇప్పుడు పర్షియాలో జరుగుచున్నది కేవలము స్వదేశాంతర్యుద్ధమే. దేశమధ్యంలోఉన్న పర్షియా ప్రభుత్వాధికార బలము క్రమేణ క్షీణించిపోవుచున్నది. ఆయుధపుపట్టులవంటి కొన్ని ముఖ్యమైన పట్టణములు కేంద్రప్రభుత్వమునకు అందుబాటులో లేకుండా విప్లవకారులచే ఆవరింపబడుచున్నవి.

పర్షియాలోఉన్న జనసంఖ్యలో సగం మందికంటె హెచ్చుజనం ఇప్పుడు టెహరాను ప్రభుత్వ పీఠాధికారముక్రింద లేరు.

పర్షియా పార్లమెంటులోని సభ్యవర్గమునందు రష్యాయెడల అభిమానంగలవారే ఎక్కువగా యున్నారు. ఈ పార్టీ బలమే రోజురోజుకూ ఎక్కువగుచున్నది. మంచిమంచి భూస్వాములు చాలామంది ఉన్నారు. వారందరు పర్షియాలో సారవంతమైన ఉత్తరప్రాంతములోనివారే. ఈ భూస్వాముల పార్టీతాలూకు 45 మంది పర్షియను పార్లమెంటులో ఉన్నారు. వీరందరూ రష్యాతో సమాధానపడవలెననే ఆతురతతోనున్నారు. రష్యాభిమానులైన టూడే పార్టీవారు ఆయాపరిశ్రమలయందు పనిచేయుచున్న కార్మికవర్గములను తమ పక్షమునకు త్రిప్పుకొనుటకై ఎక్కువగా ఆందోళనచేయుచున్నారు. నూనెగనులలో పనిచేయు కార్మికులుగాక, పర్షియాలో 50 వేలమంది కార్మికులున్నారు. పర్షియాలో ఇంత విప్లవము జరుగుచున్నప్పటికి, వ్యవసాయదారులైన రైతుల కేవిధమైన ఒత్తిడియున్నూ లేదు. ఈ విప్లవముతో సంబంధంలేకుండానే ఉన్నారు. టూడేపార్టీ 1. టాబ్రిజ్‌లోను, 2. ఇస్పహాన్‌లోను, 3. ఆరాకులోను చాలా బలంగా ఉంది. వీరందరూ టెహరానులో నున్న ప్రస్తుత కేంద్రప్రభుత్వమునకు ప్రతికూలంగా తిరుగుబాటు చేస్తున్నారు. టూడేపార్టీవారు పర్షియాలో ఏ పట్టణము నైనను ఆక్రమించగానే అక్కడ ప్రజలకు రొట్టెల సప్లయి చాలా చౌకగా చేయుటకు చౌకధరల దుకాణపద్ధతిని అమలుపరుస్తున్నారు. అచట ప్రజలకు కూలిరేట్లు హెచ్చుగా యిస్తబడేటట్లు కట్టుదిట్టములు చేస్తున్నారు. ప్రజలకు కావలసిన వస్త్రములను సరఫరా చేయిస్తున్నారు.

పరిషియాలో ప్రస్తుత ప్రభుత్వం

పరిషియాలో 1 కోటి 20 లక్షల జనసంఖ్య ఉంది. కాని ప్రభుత్వాధికారం అంతా పెద్ద పెద్ద భూస్వాములకు ధనాఢ్యులు చలాయిస్తున్నారు. ఈ ధనాఢ్యులగువారు 2,000 కుటుంబాల వారున్నారు, ఈ 2 వేల కుటుంబాలు 1 కోటి 20 లక్షల జనాన్ని పాలిస్తున్నారు. పరిషియాలో లక్షాధికారులు, భిక్షాధికారులేగాని మధ్యరకంవారులేరు. టెహరాను నగరంలో 8 లక్షల జనం ఉంటే, వారిలో 7 లక్షలమంది ఆకలితో మలమల మాడుచున్నారు. ప్రజలకు సరియైన వస్తు సామగ్రుల సరఫరా సివిలు అధికారులు ఏర్పాటు చేయలేదు. ప్రభుత్వాధికారులు లంచగొండులు. ప్రజారోగ్య విధానం చాలా అధమస్థితిలో ఉంది. సోజ్జరులకు పోలీసుశాఖవారికి

(2 వ పేజీ చూడుము)

కాప్టెను షా నవాజు కాంగ్రెసు అభ్యర్థి

పంజాబు అసెంబ్లీ ఎన్నిక

లాహోరు, డిసెంబరు 9: పంజాబు అసెంబ్లీ ఎన్నికలలో పంజాబులోని దక్షిణ ప్రాంతంలో ఒక మహమ్మదీయ నియోజకవర్గమునందు కాంగ్రెసు అభ్యర్థిగా కాప్టెను షా నవాజుగారు నియమింపబడిరి. ఢిల్లీలో వీరు ప్రస్తుతము లాల్ ఖిల్లాలో నిర్బంధితులుగానున్నారు ఆజాదు హిందు ఫౌజు ముద్దాయిలలో నొకరుగా నున్నారు.

పరిషియా సమస్య: రష్యా జవాబు

వాషింగ్టను, డిసెంబరు 8: రష్యాసేనలను పరిషియాలోనుంచి జనవరి 1 వ తేదీనాటికి తొలగించవలెనని అమెరికా ప్రభుత్వము రష్యాప్రభుత్వానికి లేఖ వ్రాసింది. ఆ లేఖకు జవాబుగా రష్యా ప్రభుత్వం యిలా వ్రాసింది. ఈ జవాబును అమెరికా ప్రభుత్వం నేడు ప్రకటించింది.

పరిషియాలో యిప్పుడు జరిగే సంక్షోభం ఆయుధాలతో జరుగుచున్న తిరుగుబాటుకాదు. టెహరాను ప్రభుత్వంమీద జరిగే తిరుగుబాటు కాదు.

ఉత్తర పరిషియాలో ఇదివరకేకొన్ని పరిషియాప్రభుత్వ సేనలున్నాయి. అచటకు మరికొన్ని కొత్తసేనలను పరిషియా ప్రభుత్వము పంపదలంచినది. అచటి ప్రజాశాంతిని సెలకొల్పుటకు కొత్తసేనలను అక్కడికి పంపవలసిన అగత్యంలేదు. కొత్త పరిషియనుసేనలు అక్కడికి పంపితే, మరింత సంక్షోభం అక్కడ ఎక్కువగును, ఈసంగతిని పరిషియా ప్రభుత్వానికి తెలియబరిచియున్నాము. కొత్తసేనలను పంపించిన కొలదీ పోరాటం ఎక్కువై మరికొన్ని కొత్తసేనలను ఇంకా పంపవలసి వస్తుంది.

ఆజాద్‌హింద్ ప్రభుత్వస్థాయి

'లాల్‌ఖిల్లా' విచారణలో జపాన్‌వారి సాక్ష్యం

'భారతదేశానికి స్వాతంత్ర్యం ఇవ్వడమే జపాన్ యుద్ధలక్ష్యం'

లాల్‌ఖిల్లా న్యూఢిల్లీ, డిసెంబరు 8: జపాన్ విదేశాంగ కార్యాలయములో యుద్ధసమయాన పనిచేసిన యిద్దరు జపానీయులచేత ఆజాద్ హింద్ ఫౌజు విచారణలో సుభాసుబోసు ఆజాద్ హింద్ ప్రభుత్వము స్వతంత్ర ప్రభుత్వము అని చెప్పించడానికి డిఫెన్సువారు ప్రయత్నము చేసినారు. ప్రాసిక్యూషన్‌వారు ఆ ప్రభుత్వము జపానువారి బొమ్మలాట ప్రభుత్వముఅని చెప్పించడానికి ప్రయత్నము చేసినారు.

జపాను మొదటిసాక్షి హోటా. ప్రాసిక్యూషనువారు ఈయన చేత అనుకూలముగా పలికించలేక పోయినారు. రెండో సాక్షి షినిచి చేత జపాను యుద్ధతంత్రము కోసము ఆజాదు హిందు ప్రభుత్వము సెలకోల్పినట్లు చెప్పించినారు. ఆయితే డిఫెన్సువారున్నూ ఈ సాక్షిని రీ ఎగ్జామిన్‌చేసి హిందూదేశాన్ని స్వతంత్రము చేయడమే జపాను యుద్ధతంత్రము అని చెప్పించగలిగినారు.

హోటా చక్కని ఇంగ్లీషులో సాక్ష్యము యిచ్చినాడు. షినిచి మట్టుపో పోట సాక్ష్యాన్ని ఆర్మీతర్జుమాదారు ఇంగ్లీషులోకి తర్జుమాచేసి చెప్పినాడు. హోటా సాక్ష్యము యివ్వకము అయిపోగానే డిఫెన్సు లాయర్లపక్కను కూర్చుని షినిచి చెపుతూఉండీ సరిగా తర్జుమా అవుతూ ఉంది లేదీచెప్పి సహాయము చేసినాడు.

మొదటిసాక్షి ఆజాద్ హింద్ ప్రభుత్వము తాలూకు జపాను డాక్యుమెంట్లు దాఖలు చేసినాడు.

హోటా సాక్ష్యములో ముఖ్యాంశాలు.

1943 అక్టోబరు 21 వ తేదీన తాత్కాలిక స్వతంత్ర భారత ప్రభుత్వ ప్రకటనము జరిగింది. దాని జపాను గవర్నమెంటువారు అంగీకరించినారు. సాయము చేయదలచినారు. 1943 అక్టోబరు 23 వ తేదీన ఈ విషయాన్ని ఇంపీరియల్ జపాను గవర్నమెంటువారు ఒక పత్రాన్ని ప్రకటించినారు. (ఆపత్రాన్ని సాక్షి దాఖలు చేసినాడు) ఆపత్రాన్ని నేనే తయారు చేసినాను. ఆతేదీనే (1943 అక్టోబరు 23) జపాను గవర్నమెంటువారు ఇంకొక స్టేటుమెంటు చేసినారు. "బహుకాలమునుంచి జపానువారు అనుకొన్నట్లుగా స్వతంత్ర భారత ప్రభుత్వము ఏర్పడ్డదనిన్నీ ఆ ప్రభుత్వాధికారులను వెనకేర్చడానికి జపాను సమస్త సాయములూ చేయవలెనని ఆ పత్రంలో ఉంది. (ఈ పత్రాన్నీ సాక్షి దాఖలు చేసినాడు.)

1943 నవంబరు 6 వ తేదీన జపాను ప్రధానమంత్రి టోజో ఈ విధముగా ఉపన్యసించినాడు. "ఆజాద్ హింద్ వారి తాత్కాలిక గవర్నమెంటు ఏర్పడి అది స్థిరపడిపోయింది. భారత దేశభక్తులందరున్నూ ఆ గవర్నమెంటుకింద పని చేసి తమ ఆశయాలు సిద్ధించేట్లు సంకల్పించుకొన్నారు. ఇప్పుడు జపాను ప్రభుత్వమువారు ఆక్రమించుకొన్న అండమాన్‌నికోబార్ ద్వీపాలను ఆజాద్ హింద్ గవర్నమెంటువారికి జపాను ప్రభుత్వము త్వరలో ఒప్పగించదలచుకొన్నది. భారతీయుల స్వాతంత్ర్య పోరాటానికి జపానువారు సాయము చేస్తానడానికి ఇది నిదర్శనము అవుతుంది. భారతీయుల స్వాతంత్ర్య పోరాటానికి జపాను సర్వవిధాలా తోడుపడుతుంది. అందుకు భారతీయులున్నూ అధికముగా పనిచేయవలెను.

ప్రాసిక్యూషను తరపున యస్. పి. ఇంజనీరు వేసిన ప్రశ్నలకు సాక్షి ఈ విధముగా సమాధానము చెప్పినాడు.

"టోజో ఉపన్యాసము చేసినప్పుడు నేను లేను. ఆ ఉపన్యాసము విదేశాంగ కార్యాలయమునకు వచ్చింది. ఈ పయిన చెప్పినది ఆ ఉపన్యాసములో ఒక భాగ

2 వ పేజీ చూడుడు

సర్ సర్వా 71 వ జన్మదినోత్సవము

ఆంగ్ల, భారత ప్రముఖుల అభినందనములు

అలహాబాదు, డిసెంబరు 8: రైట్ ఆనరబిల్ సర్ తేజబహద్దూర్ సప్రూ గారికి నేటితో 70 సంవత్సరములు నిండినవి. ఈ శుభ సమయమున భారతదేశము నందలి ప్రముఖులును, బ్రిటిషు ప్రజాహిత జీవనమునందు పాల్గొను ప్రముఖులును పెక్కురు సర్ తేజబహద్దూర్‌గారి నభినందించుచు సందేశములంపిరి. ఈ సందేశము లన్నిటిని అలహాబాదు 'స్వెంటియెత్ సెంచరీ' సంపాదకులు శ్రీ కే. ఈశ్వరదత్తుగారు సంపుటీకరించి యున్నారు. ఈ సంపుటము త్వరలో ప్రచురింపబడును. చక్కగా తైపుచేయబడిన ఈ సంపుటముయొక్క ప్రతియొకటి జన్మదినోత్సవ సమయమున సర్ తేజబహద్దూర్‌గారికి సమర్పింపబడినది. అ. ప్రె.

పండిత నెహ్రూను బర్మామలయాలకు పంపడానికి వర్కింగ్ కమిటీ నిశ్చయం

వివిధ రాష్ట్రాలలోని కాంగ్రెస్ తగాదాల పరిష్కారానికి ప్రముఖుల నియామకం

రాజగోపాలాచారిగారికి కాంగ్రెస్‌లో ప్రవేశమివ్వండని రాజన్ ప్రభృతుల రాయబారం

కలకత్తా, డిసెంబరు 8: బర్మా మలయాలలోని భారతీయులకు సహాయ, సౌకర్యాలుసమకూర్చేందుకుగాను వర్కింగుకమిటీతరపున పండిత జవాహరిలాల్ నెహ్రూను అక్కడికి పంపడానికి నిశ్చయించడం, సర్దార్ వల్లభాయ్‌పటేల్ అధ్యక్షతను 'ఆజాద్ హింద్ ఫౌజ్ సహాయ సంఘా'న్ని ఏర్పాటుచేయడం, దక్షిణదేశపు ఎన్నికల తగాదాలను కొన్నిటిని గురించి ఆలోచించడం, పండిత నెహ్రూను దక్షిణాదికీ, పండిత గోవిందవల్లభపంత్‌ను పంజాబుకూ, జనాబ్ అసఫాలీని వాయవ్య సరిహద్దురాష్ట్రానికీ-ఆయా రాష్ట్రాలలోని తగాదాలను పరిష్కారం చేసే నిమిత్తం - పంపడానికి నిశ్చయించడం-ఇని ఇవ్వాళ కాంగ్రెసు వర్కింగ్‌కమిటీవారు చేసిన ప్రధాన తీర్మానాలు.

వర్కింగు కమిటీ ఇవ్వాళ రెండుసార్లు సమావేశమైంది. మొత్తం 6 గంటలసేపు చర్చలు జరిగాయి. ఇవ్వాళిటి సమావేశాలకు గాంధీజీ హాజరుకాలేదు. గాంధీజీ సలహా, సహాయం అవసరమని తోచినప్పుడే ఆయనను సమావేశాలకు ఆహ్వానించడమవుతుందని రాష్ట్రపతి ఆజాద్ అన్నాడు. రేపటి సమావేశాలకుకూడా గాంధీజీ హాజరుకావని తెలుస్తుంది. సోమవారం నాడు వైస్రాయ్ వేవెల్‌ను కలుసుకోవలసి ఉన్నందున ఆదివారంనాడే ఆయన పూనాప్రతం జరుపుకున్నాడు.

1942 నాటి ('పోరాటం') సందర్భంలో కమ్యూనిస్టుల ప్రవర్తన విషయమై కొందరు కాంగ్రెస్‌వారులుచేసిన ఆరోపణలను విచారించేందుకు పూనా సమావేశంలో ఏర్పాటు చేయబడిన ఉపసంఘంవారు తయారుచేసిన నివేదిక వర్కింగు కమిటీకి అందింది. "మీ సభ్యత్వాలను యెందుకు రద్దుచేయరాదు?" అని ఎ. ఐ. సి. సి. సభ్యులైన కొందరు కమ్యూనిస్టులకు రాష్ట్రపతి ఆజాద్ జారీచేసిన ప్రకటనకు కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి పి. సి. జోషీ ఇచ్చిన ప్రత్యుత్తరం కూడా వర్కింగ్‌కమిటీకి అందింది. కమిటీ వారిప్పుడు యీ ప్రకటనను పరిశీలిస్తున్నారు. కలకత్తాలో జరిగే సమావేశాల సందర్భంలోనే ఈవిషయమై ఒక నిర్ణయం జరుగుతుందని తెలుస్తోంది.

2 వ పేజీ చూడుడు

ఎన్నికల ప్రణాళిక

కాంగ్రెసు వర్కింగు కమిటి

కలకత్తా, డిసెంబరు 9: కలకత్తాలో కాంగ్రెసు వర్కింగు కమిటీ సమావేశం నేడుదయము 11 గం. వరకు జరిగింది. తిరిగి నేటి మధ్యాహ్నము 2 గంటలకు సమావేశమగును. పండిత నెహ్రూగారు తాము మలయాకు బర్మాకు యెప్పుడు వెళ్లేదరో ఇంకా నిర్ధారణ కాలేదన్నారు.

కాంగ్రెసు కార్యవర్గం 9 వ తేదీ సమావేశంలో ఎన్నికల ప్రణాళిక ముసాయిదా చర్చించింది. 1936 ప్రణాళికను పోలి ఉంది. గాంధిజీ అంగీకరించినమీదట మంగళవారంగాని బుధవారంగాని ప్రకటింపబడును.

'మత సమస్యా పరిష్కారానికి మార్గం చూపింది'

అహింఫౌజుకు పటేల్, నెహ్రూల జోహార్లు

కలకత్తా, డిసెంబర్ 8: ఆజాద్ హింద్ ఫౌజ్ వారం ప్రారంభి సమయంలో ఇవ్వాళ యిక్కడ బ్రహ్మాండమైన సభ జరిగింది. కలకత్తా దక్షిణభాగంలోని దేశప్రియపార్కులోనూ ఆపరిసరాలంతటానూ ఇసకవేస్తే రాలకుండా జనం కూడారు. సుమారు 2 లక్షలుమంది హాజరై ఉంటారని అంచనా వేస్తున్నారు.

ఈ సభకు శ్రీ శరచ్చంద్రబోస్ అధ్యక్షత వహించాడు. సర్దార్ వల్లభాయ్ పటేల్, పండిత జవాహర్‌లాల్ నెహ్రూ సభలో ఉపన్యసించారు.

రమ్యంగా అలంకృతమైన వేదికపైన, సుభాషచంద్రబోస్ విగ్రహం అమర్చబడింది. ఆ. హిం. ఫౌజు సర్వాధిపతి వేషంలో ఉన్న సుభాషచంద్రుడు ఆ విగ్రహంలో మూర్తీభవించాడు. సర్దార్ పటేల్ ఆ విగ్రహాన్ని ఆవిష్కరించినప్పుడు ప్రజల జయ జయధ్వానాలతో దిక్కులు పిక్కటిల్లాయి.

వేదికముందు అమర్చబడిన మృణ్మయ పాత్రలోనుంచి ధూపం భారతీయుల దేశభక్తి రసములుచున్నదని నిరూపిస్తున్నదా అన్నట్లు మాలికలుగా వెలికివస్తోంది.

పటేల్ ఉపన్యాసం

ఆహింఫౌజుకు చెందిన పురుషులూ స్త్రీలూ చూపిన ధైర్యానికీ చేసినత్యాగానికీ జోహార్లు. భారత స్వాతంత్ర్య సైన్యానికి మణిపూసకాదగిన ఈసేన దేశానికి ఒక గొప్ప పాఠంనేర్పింది. మతరీత్యా విభేదాలను ఈసేన పరిగణించలేదు. భారత రాజకీయ పక్షాలు అనుసరించదగిన, వలసిన అద్భుత మార్గాన్ని ఈసేన చూపింది.

ఈనాడు కాంగ్రెస్ ఆహింఫౌజుకు జోహారు లర్పిస్తున్నమాట నిజం. కోర్టు మార్షల్ విచారణలో ఈ ఫౌజుకు చెందినవారి తరఫున వాదిస్తున్నమాట నిజం అయితే అట్లా చేస్తున్నంతమాత్రంచేత కాంగ్రెస్ ఆహింసా సిద్ధాంతాన్ని కట్టిపెట్టిందని తప్పు అభిప్రాయం పడరాదు. కాంగ్రెస్ ఇప్పుడు కూడా ఆహింసా సిద్ధాంతాన్నే అవలంబిస్తుంది. అయితే అహింస అంటే పిరికితనం అనకోరాదు. స్వాతంత్ర్య పోరాటం ఆహింసా సిద్ధాంతానుసారం పరగాలని మహాత్మా గాంధి బోధించాడు. స్వాతంత్ర్యం పొందేందుకు కాంగ్రెస్ ఆవిధానమే అవలంబిస్తుంది. అయితే ఆ. హిం. ఫౌజ్ సైనికులు అద్భుతమైన ధైర్యం, ఆత్మత్యాగం చూపారు కనక వారికి కాంగ్రెస్‌లో స్థానం ఉంది. వారు యిక తమ ఖడ్గాలను వరలలో పెట్టాలి.

ఇండియా కార్యదర్శి మొన్నను దౌర్జన్యప్రయత్నాలను సహించమన్నాడు. భారతదేశంలో పరాయి ప్రభుత్వం కలకాలం ఉండడాన్ని సహించం అని చెప్తున్నాను. 'క్విట్ ఇండియా' అన్నదానినే మనం ఉచ్చారిస్తున్నాం.

2 వ పేజీ చూడుడు

మూడురాజ్యాల విదేశమంత్రులసభ

మాస్కోలో డిసెంబరు 15 తేదీ జరుగుతుంది

వాషింగుటను, డిసెంబరు 8: బ్రిటను, రష్యా, అమెరికాల విదేశ మంత్రులు మాస్కోలో రేపు శనివారం 15-వ తేదీన మాస్కోలో సమావేశ మవుతున్నట్లు అధికార ప్రకటన తెలియ జేస్తున్నది. క్లిష్ట అంతర్జాతీయ సమస్యలను, పరమాణు శక్తి కంట్రోలు విషయాన్నిగురించి వీరు చర్చిస్తారు.

అమెరికా విదేశమంత్రి జేమ్స్ బైర్నెస్ రష్యా రాజధానికి వచ్చేశుక్రవారం ప్రారంభంలో ప్రయాణము కావచ్చునని అమెరికన్ అసోసియేటెడ్ ప్రెస్ వార్త. జేమ్స్ బైర్నెస్ క్రిస్మసు పండగలోపుగానే స్వదేశానికి తిరిగిరావచ్చు.

మూడు విదేశాంగ మంత్రులూ సమావేశం కాబోతున్నారు కాబట్టి మూడు రాజ్యాల సంబంధాలు ఆశాజనకంగా పరిణమిస్తవని అనుకోడానికి వీలున్నది.

బ్రిటిషు విదేశాంగశాఖ ప్రకటన ఒకటి ఈ విధంగా తెలియజేస్తున్నది: "మూడు విదేశ మంత్రులూ మూడు రాజ్యాలకు చెందిన వివిధ సమస్యలను గురించీ, పరమాణు శక్తి సమస్యను గురించీ చర్చిస్తారు"

రాయిటర్ రాజకీయ విలేఖరి ఈ విధముగా వ్రాస్తున్నాడు:

మూడు దేశాల విదేశ మంత్రులూ బహుశా ఈ కింది విషయాలకు చర్చించవచ్చు: మారప్రాచ్య సమస్యలు. (జపానుపై ఆధ్వర్యం; శాంతి ఒడంబడికలు); పర్షియా సమస్య; చైనాపరిస్థితి; యూరప్ రాజ్య శాంతిస్థాపన సంఘాల సమస్యలు.

మూడు అగ్రరాజ్యాల మధ్య స్నేహపూర్వక వాతావరణాన్ని ఏర్పాటు చేసుకోవడమే ఈ విదేశ మంత్రుల సభను జరపడములో ఉద్దేశమై వుంటుంది.

విదేశ మంత్రులు మళ్లీరా సమావేశమవుతారనే వార్తను మాస్కో పత్రికలు ఏ విధమైన వ్యాఖ్యానమూ లేకుండాప్రకటించినవి.

కలకత్తా సంప్రతింపులు

రాజకీయ పరిస్థితిలో ఏమీమార్పు కలుగదు

ఢిల్లీవర్గాల అభిప్రాయం

కలకత్తా, డిసెంబరు 8: ప్రభుత్వ భవనములో సోమవారం నాడు గాంధీ మహాత్ముడికీ లార్డు వేవెల్‌కు జరుగనున్న సమావేశానికై కలకత్తా అంతా ఆతురతతో ఎదురుచూస్తోంది.

ఈ సమావేశ ఫలితంగా భారత స్వాతంత్ర్య సమస్యకు సంబంధించిన అనేక ముఖ్యవిషయములు తేలవచ్చును.

గాంధీ కౌనేలు ఏమాట్లాడుకున్నారు అనే విషయమై ఊహాగానమే తప్ప అసలు విషయం బైటపడలేదు.

కార్యనిర్వాహకవర్గమువారు తమచర్చనీయాంశాలలో గాంధీ కౌనే సంప్రదింపులకే ప్రాధాన్యమిచ్చియున్నందునను, గాంధీజీ సోడేపూర్‌నుంచి పదిమైళ్లదూరము ప్రయాణంచేసి కార్యనిర్వాహకవర్గ సమావేశానికి స్వయంగా వచ్చియున్నందునను, భారత స్వాతంత్ర్యానికి సంబంధించిన కొన్ని ముఖ్యవిషయముల గూర్చి గాంధీ కౌనేలు మాట్లాడుకొని యుండవచ్చునని కొందరు నాయకు లనుకుంటున్నారు. జరుగనున్న గాంధీ వేవెల్ సమావేశము చాలా ప్రధానమైనదనీ, ఈ సమావేశ పర్యవసానంగా ఏదైనా సంభవిస్తుందనీ, ఇక్కడి రాజకీయ వర్గాలు భావిస్తున్నవి. కార్యనిర్వాహక వర్గముయొక్క ప్రస్తుత సమావేశం "చారిత్రకం" కాగలదనీ, దేశముయొక్క వర్తమాన భవిష్యత్తులకు సంబంధించిన అనేక ముఖ్య విషయాల గూర్చి ఈ సమావేశంలో మహన్నిర్ణయాలు జరుగవచ్చునని కొందరు జోస్యం చెబుతున్నారు.

కలకత్తా రాజకీయ వర్గాల భావన ఇట్లా ఉండగా, ఢిల్లీనుంచి ప్రెస్టన్ గ్రోవరు (ఏ. పి. ఏ. విలేఖరి) పంపిన వార్త వీరి భావాలకు సరిగా విరుద్ధంగా ఉన్నది.

కాంగ్రెసు నాయకులయొక్కయు, గవర్నర్ కౌనే లార్డు వేవెల్‌ల యొక్కయు సంభాషణల ఫలితంగా దేశరాజకీయ పరిస్థితులలో ముఖ్యమైన మార్పులేమీ జరుగబోవని విశ్వసనీయ వర్గాలద్వారా తెలియవచ్చినట్లు గ్రోవర్ వ్రాస్తున్నాడు.

ఈ సమావేశాలవల్ల రెండు పర్యవసానాలుమటుకు కలుగుతై.

1. కాంగ్రెసు రాజకీయ ప్రచారానికి యీ సమావేశములు దోహదమౌతై. ముస్లిం లీగుకు చికాకు కలుగుతుంది.

2. కాంగ్రెసులో గాంధీమహాత్మునికి కల ప్రాధాన్యత తిరిగి నెల్లకొంతుంది, రాష్ట్రపతి, పటేల్, నెహ్రూలు రాజకీయ ఖైదీల విడుదల విషయమై గవర్నరుతో చర్చించారని తెలియవచ్చింది. కాంగ్రెసుకు కావలసినంత ప్రజాప్రాతినిధ్యం ఉండడంచేత, వీరుదొక్క అంగీకార అనంగీకారాలతో ప్రమేయం లేకుండానే కాంగ్రెసుకు ప్రభుత్వాన్ని అప్పగించడం సబబేనని నాయకులు పునరుద్ఘాటించారనీ,

(2 వ పేజీ చూడుడు)

MADURA LAKSHMI READYMADEGARMENTS
సప్లయిలు
మీకముగా వున్నవి.
మీకు అత్యవసరముగా
వున్నంతవరకే కొనండి.
మాన్యుఫాక్చరర్సు:
"LAKSHMI" READYMADE MFG. CO., MADURA.
"లక్ష్మి" రెడీమేడ్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ, మధుర.
సేల్సు డిపో: 116, సైనియప్ప నాయక్ వీధి, పి. టి. మదరాసు.

ప్రీ యిండియా జనరల్
ముందుకు నడచుచున్నది
క్రొత్త జీవిత భీమా వ్యాపారము (యథార్థపు అంకెలు)
1942 ... ... రు. 37,22,916/-
1943 ... ... రు. 45,15,992/-
1944 ... ... రు. 76,29,933/-
గతసాలులో 69% హెచ్చు
చెల్లించిన క్లెయిములు రు. 38,04,000/- లు మించినది.
జీవితము, అగ్ని, ప్రమాదము, నౌకా
భీమాకుగాని ప్రాతినిధ్యమునకుగాని ఉత్తమ సంస్థ
ప్రీ యిండియా జనరల్
యిన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్,
హెడ్డాఫీసు: కౌఖపూర్.
స్థాపితము 1934.
చైర్మన్ సర్ పడంపట్ సింఘానియా, కేటి.
లైఫ్ మేనేజరు ఆర్. ఎన్. చోప్రా బి. ఏ., ఎల్.ఎల్. బి.
మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. కే. భార్గవా బి. ఏ., ఎఫ్. సి. ఐ.
ఇన్‌స్పెక్టర్లు, చీఫ్ యేజంట్లు మరతులకు వ్రాయుడు. మద్రాసు బ్రాంచి: 11, లింగిశెట్టివీధి.

డా॥ నారూగారికి ప్రశంసాలేఖ

వి. వి. పిళ్లై,
గిడ్డంగివీధి, మదరాసు.

పదేండ్లనుండి నేను బలహీనతవల్ల బాధపడుచున్నాను. మద్రాసులోను యితర చోట్లను అనేకమంది డాక్టర్ల చికిత్సను పొందినాను. ప్రయోజనం లేకపోయింది. ఆశలన్నీ వదులుకొన్నాను. ఆఖరు ప్రయత్నంగా డా॥ నారూను చూడమని నా స్నేహితులూ కరు స్వానుభవమీద సలహా యిచ్చినారు.

పునర్ యౌవనమును చేకూర్చుటలో స్పెషలిస్టు అయిన డాక్టరు నారూగారిని చూచినాను. ఇతరులతో గల అనుభవము బట్టి మొదట నమ్మలేకపోయినాను. దీర్ఘముగా ఆలోచించినమీదట డా॥ నారూగారిని యాచినాను. ఇప్పుడు హాయిగా వున్నాను.

డాక్టరు నారూగారికి చాల కృతజ్ఞుడనై వున్నాను. నా ప్రాణమును కాపాడిన డా॥ నారూగారి కృతజ్ఞతకు బదులుగా, నాబలె బాధపడుచున్న ప్రతివారిని డా॥ నారూగారితో సంప్రతించవలెనని గట్టిగా శిఫారసు చేయుచున్నాను. డాక్టర్ నారూ ఆస్పిటల్, 24 బ్రాడ్వే, మదరాసు. నారూ ఆస్పిటల్ 233, అవెన్యూరోడ్ (సిటీ మార్కెట్ సైడ్) బెంగుళూరుసిటీ. సంప్రదింపు వేళలు: ఉ॥ 8 నుండి 12 గంటలవరకు; సా॥ 4 మొదలు 8 గంటలవరకు. ఆదివారాలు కేవలంరోజులోగూడ తెరవబడును. జవాబుకు బిళ్ల అంటించిన కవరు పంపుడు. చికిత్స రహస్యముగా వుంచబడును.

ఆరోగ్యమందిరము
బెజవాడ

ఇచ్చట రోగులు నివసించుటకు చక్కని సదుపాయములు గలవు. శ్రీ భీమగ్రన్థ ఆచంట లక్ష్మీపతిగారు ఈనెల ఆఖరువారములో నిఖిలభారత ఆయుర్వేదమహాసమ్మేళనమునకుగాను ఉడిపి వెళ్లవలసియుండుట చేత ఈనెల 20 వ తేదీ మొదలు 25 వ తేదీ వరకు మాత్రము బెజవాడలోనుండి రోగులను పరీక్షించి చికిత్స చేయుదురు.

సర్వాధికారి,
ఆరోగ్యమందిరము, సర్కస్ మైదానము,
6-12-45 గవర్నరుపేట - బెజవాడ.

ఈ వలెను

పంజాబు, లాహోరు, బాటా పూరులోని బాటా షూ కంపెనీ లిమిటెడ్‌కు చెప్పులుకుట్టువారు కావలెను. గొర్రెచర్మములు, బీం స్లమర్సు, లీమ్సు స్కడ్డర్సు - మద్రాసీపనివారైతే శ్రేష్టము. మంచి జీతము, రేషనులు, నివాసవసతులు యివ్వబడును. స్టాఫ్ మేనేజరుకు వ్రాయుడు. లేదా నేరుగా చూడుడు.
BATA.

ఇంగ్లండు అమెరికాలో యేజన్సీలు

మంచి కొనుగోలు యేర్పాట్లు గల ఒక సుస్థాపిత మైన ఫరముకు యిండియాలో ప్రతి ముఖ్య పట్టణములో నున్ను యేజంటు కావలెను. జీతములు ఇంగ్లీషులో వ్రాయుడు.

DESAI & Co.
East West Building,
Apollo Street, Fort BOMBAY.

మెండరు

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే

బెజవాడ డిస్ట్రిక్టులో "కొన్ని బ్రిడ్జీలను తిరిగి నిర్మించుటకు మద్రాసు, పార్కు టౌన్, ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే, చీఫ్ యింజనీరుగారు వేర్వేరుగా సీలు వేసిన టెండర్లను కోరుచున్నారు.

(a) మద్రాసు - గూడూరు మధ్య 9 బ్రిడ్జీలు.

(b) గూడూరు - పులవాడు మధ్య 10 బ్రిడ్జీలు.

మెండరుదారులకు యిన్‌స్పెక్షన్సుతో టెండరు ఫారములు స్పెసిఫికేషనులతో బ్రిడ్జీలజాబితా, కంట్రాక్టుపరతులు, రేట్లు షెడ్యూలుకలిగిన ఒక్కొకదానికి రు 10 లవంతున చెల్లించి చీఫ్ యింజనీరుగారికుండి తెప్పించుకొనవచ్చును. ఈ పొమ్ము వాపసు యివ్వబడదు. ప్రతి టెండరుతోను రు 500 లు డిపాజిటు చెల్లించవలెను. పనులు గురించిన కోటేషన్లు మద్రాసు, బ్రిడ్జీల యెగ్జిక్యూటివు యింజనీరుగారికుండి తెలిసికొనవచ్చును.

మద్రాసు చీఫ్ యింజనీరుగారి ఆఫీసుకు 1946 జనవరి 4 శుక్రవారము పగలు 12 గం॥ లకు మించకుండ చేరునట్లు టెండర్లు పంపవలెను.

డాష్‌లైట్ వత్తులు

అగ్నిరక్షణల ల్యాంపులకు లాంతరులకు గలవు. మంచి కాంతి, చాలకాలం మన్నులకు పేరుగాంచినవి.
Radhakanto Doss & Sons Ltd,
211, Old China Bazar St, Calcutta.

"కంటిపోర" యిందు ఆపరేషన్ లేకుండ సయమగును. డాయ్‌కెమిరత్న బిరిట్ Eyerit కొంతకాలం వాడితే వెంటనే గుణమిస్తుంది. వేనరువేలమందికి రుదిరినది. బుడ్డి రు. 1-4-0 జాబులు యింగ్లీషులోవ్రాయుడు.
Dr. R. MOHALANOVIS,
Post Box No. 10013, Calcutta.

"ఆంధ్రపత్రిక" నిధి

ఇంతవరకూ వసూళ్లు-రు. 36,213-11-10

తుపాను బాధితులకు సహాయము చేయండి

గుంటూరు, కృష్ణా, ఉభయగోదావరి విశాఖపట్నం జిల్లాలు తుపానువలన నష్టపడినవి. ప్రతివారూ తమ శక్తికొద్దీ వెంటనే సహాయము చేయాలి.

తుపానుబాధితుల సహాయనిధిని "ఆంధ్రపత్రిక" ఏర్పరచినది.

ఈ నిధికివచ్చిన మొత్తములు కేంద్రసంఘమునకు పంపబడును.

విరాళములు పంపువారు "తుపాను బాధితుల సహాయనిధి" అని ఆంధ్రపత్రిక కార్యాలయం. తంబుచెట్టివీధి మద్రాసుకు మనియార్డరుద్వారాగాని చెక్కుద్వారాగాని పంపవచ్చును.

డిసెంబరు 8 వ తేదీ వచ్చిన మొత్తములు:

శిరసు రాజుపాలెం రైతులు శ్రీ యన్. నరసింహులు నాయుడు ద్వారా	22-4-0
కాకినాడ నేవనల్ యింజినీరింగు వర్క్సు	30-0-0
కాకతీర్థ పురోహితులు శ్రీరాం కుమార్జీ	21-0-0
యన్. వి. నరసింహాచార్యులు కరుమూరు	20-0-0
తి. 3, 4, 5 తా. వచ్చిన మొత్తం.	238-3-0
మొత్తం రు.	331-7-0
కేంద్రసంఘకార్యదర్శి సూచనలననుసరించి జిల్లాసంఘాలకు పంపినది	15,300-0-0
డా. పట్టాభి సీతారామయ్యగార్కి పంపినది.	500-0-0
మీవద్ద నిలవఉన్న మొత్తం	20,082-4-10
మొత్తం రు.	36,213-11-10

3, 4, 5 తా. మణియార్డరు రూ 238-3-0 వివరాలు

పా. పుండరీకాక్షుడు 1, కి. వెంగన్న శ్రేష్టి వల్లూరు 10, ఆర్యయువజనసంఘం 2, హెడ్‌మాస్టర్ ఆర్. సి. యం. ట్రయినింగు స్కూల్ నువడాల 5, ప్యాపర్రు బాలుర పాఠశాల విద్యార్థులు 2, యం. కామేశ్వరావు 1, బొల్లేపాడు హిందూ ఎలిమెంటరీ ఎయిడెడ్ పాఠశాలవారు 3, జి. అప్పారావు 6, యం. అప్పారావు 1, వి. లక్ష్మణస్వామి 1. యం. జగ్గారావు 1, యం. ఆదినారాయణ 1-0-6 మహమ్మదు పెంతు 1, కె. సంగం 1, యన్, రామ అయ్యర్ 1, కె. భామయ్య 5, పి. పి రామమూర్తిశెట్టి 1, యం. లక్ష్మీనారాయణ 1, కె. అచ్యుతరామయ్య 1, పి. రామచంద్రయ్య 1, మహమ్మదు షెరెఫ్ 1, పె. శ్రీరాములు 1, కుందన్ మల్ గణేశములో 1, ఎ. కృష్ణమాచారి 1, కె. అప్పల నరసింహ పట్నాయకు 2, జి. నాగయ్య 2, చ. సూర్యనారాయణ 1, రఘునాథ చౌదరి 1, యన్, నారాయణస్వామి 2, కె. సూర్యనారాయణ పట్నాయక్ 1, ఎన్. నాగయ్య 1, వి. నాగభూషణం 1, నారంగపూరు నాగభూషణంగారి చిల్లరవసూళ్లు ఎం. ఒ. కమిషనుపాను 13-0-6, డి. గోవిందస్వామినాయుడు 2, యన్. సి. లక్ష్మీరాజం 3, ఒ. పట్టాభిరామయ్య అండు సన్సు 5,

అన్నలూరు పట్టాభిరామయ్య 1-8-0 చలువాది బాలయ్యశెట్టి 5, దోరప్పల రంగయ్యశెట్టి 2, మాచవోలు భాస్కరశాస్త్రి 1, కోట వెంకటసుబ్బయ్య 1, ఆమలూరు సుబ్బరామయ్య 1, అన్నం చినలక్ష్మయ్య 1, అన్నం సుబ్బరామయ్య 1, యడవల్లి రామయ్య 1, యీదురు అనంతాచార్లు 1, అయితా సుబ్బరామయ్య 1, రత్నస్వామి నాడార్. 0-8-0

బి. సుబ్బరాయుడు 5, బి. గోపాలయ్య 3-2-0, కె. జాన్‌పీటరు 1, పి. శ్రీరాములు 1, పి. ఛార్లెస్ 1, డి. సుబ్బయ్య 1-8-0, కె. నాగయుని 0-8-0, జి. సుబ్రహ్మణ్యం 1, యన్. నవనీతమ్మ 0-8-0, కడప హైయ్యర్ ఎలిమెంటరీ స్కూలు పిల్లలు 8-10-0, టి. సుబ్బరాయుడు 1, పి. గంగాధరం 1, యన్. గోవిందరాజులు 1, జి. కొండయ్య 0-8-0, స్కూలు పిల్లలు 1-4-0, కమ్మగుంటపీఠి ఎయిడెడ్ స్కూలు 1-6-0, ఉ. శేషన్న 1, యం. వి. సుందరావు 2, కె. ప్రభాకరరావు 2, టి. వి. శ్రీయన్. ఆర్. ఆంజనేయులు 1-8-0, యం. రంగారావు 1, యన్. సూర్యనారాణయ 1, డి. శ్రీరామమూర్తి 1, యం. గోవిందరావు 1, యం. భ. వెంకటరెడ్డి 5, కె. కె. రత్నం 1-4-0, కె. ప్రకాశం 2, బి. దేవభక్తుడు 1, పూ. మద్దులేటి 1, టి. ఆల్‌ఫ్రెడ్ 1, జంబన్న 1, సుబ్బన్న 1, ఎ. యాకూబు 1, సుంకన్న 1, జి. దేవసహాయం 1, గురువయ్య 1, యేసయ్య 1, కొండన్న 1, నబీసాబు 1,

వి. అనంతనారాయణయ్యర్ 6, కాసలూరు వెంకట్రాయులు నాయుడు 5, కొమరవల్లి రామస్వామిశెట్టి 5, కే. సి. అరుణగిరిపిళ్లై 3, కే. రామకృష్ణపిళ్లై 3, డాక్టరు వి. ఆంజనేయులు 2, ఎ. లింగయ్యశెట్టి 2, కే. యాగమూర్తిపిళ్లై 2, ఎమ్. ఆర్. బాలకృష్ణమొదలి 2, ఏ. ఎమ్. రామస్వామిశెట్టి 2, డి. మునిస్వామిశెట్టి 2, గొడ్డం గోవిందరాజులు నాయుడు 2, ఏ. సంపతిశెట్టి 2, టి. వేణుగోపాలశెట్టి అండ్ సన్స్ 2, ఆ. మునినరసింహులు శెట్టి 2, మూ. సంపతిశెట్టి 1-8, కుమారస్వామి గురుక్కల్ 1, పి. వరదాచార్లు 1, చిన్నతంబి, చిన్నసామిగౌడు 1, సి. రంగస్వామి 1, ఎమ్. గోవిందస్వామి 1, అంబా రాఘవయ్యరెడ్డి 1, కే. సి. జానకి రాంశెట్టి 1, క్రిష్ణం రామచంద్రశెట్టి 1, పి. వెంకట్రామయ్య 1, ఆర్. రామయ్యశెట్టి 1, మహమ్మద్ నిలేమాన్‌సాహెబ్ 1, ఎమ్. దొరసామిశెట్టి 1, జి. కృష్ణయ్యనాయుడు 1, కుప్పిరెడ్డి 1, మ. తిరువేంగళంశెట్టి 1, సం. కృష్ణారెడ్డి 0-8-0, మహమ్మద్ ఉస్మాయిల్ 0-8-0.

పిచ్చక్క 1, యితరులు 2-12-0 చంద్రగిరి నాయకం 1, పి. వి. రామయ్య 1, కె. శివలింగప్ప 1, పి. సుబ్బరాయశెట్టి 1, యన్. శ్రీ రామయ్య 1, పి. రామయ్య సుప్త 1, పి. నుంచయ్య 1, పి. తిప్పయ్యశెట్టి 1, కా. అనంతయ్యశెట్టి 1, గంగే గౌడు 1, ఎ. ఆర్ శ్రీనివాసరావు 1, పి. విశ్వనాథయ్యశెట్టి 1, శ్రీ బాలసరస్వతి సంఘం 1, యితరులు. 2.

సెమరాంగ్‌లో తిరిగి అశాంతి

బటేవియా, డిసెంబరు 8: సెమరాంగులోని ప్రధాన కార్యాలయం ముట్టడించబడిందనీ, ఇండోనీషియనులు "నగరంలో బాంబుబడ్డారనీ రాయిటర్ విలేఖరి వ్రాశాడు.

సెమరాంగులో మళ్లీ అశాంతి చెలరేగడం, బాండుంగులోని డచ్చివారివల్లే ఇండోనీషియన్ల వల్లా అల్లరి ప్రారంభకావడం వీటివల్ల బ్రిటిషువారు తమకు లభ్యమైనన్ని అదనపు బలగాలను రప్పించి శాంతి నెలకొల్పడానికి నిశ్చయించినట్లు ముఖ్యస్థానాలలో ఉన్న అధికారులవల్ల తెలియవచ్చిందని అ. అ. ప్రె. విలేఖరి వ్రాశాడు. శాంతి నెలకొల్పడంతోపాటు డచ్చి ఆధిపత్యాన్ని మళ్లీ నెలకొల్పడానికి కూడా వారు నిశ్చయించుకున్నారట.

గాంధీజీతో ఇండియా కార్యదర్శి సంప్రతింపు

ఆజాద్ నెహ్రూల అభిప్రాయం కాసే ద్వారా గ్రహించారు

కలకత్తా, డిసెంబరు 8: ఇంగ్లండులోని పార్లమెంటు సభ్యులతో కూడిన ఒక రాయబారవర్గము ఇండియాకు పోవునని యు ఆనాటి వివిధరాజకీయ పక్షముల నాయకులతో సంప్రతించుననియు ఇండియా కార్యదర్శి ఇటీవల బ్రిటిష్ పార్లమెంటులో ప్రకటన చేశాడు. ఈరాయబారవర్గం యిండియాకువస్తే సైమనుకమిటీని బహిష్కరించినట్లుగా కాంగ్రెసు పార్టీవారు బహిష్కరిస్తారేమో అనే అనుమానం ఇండియాకార్యదర్శికి కలిగింది. అందువల్ల ఆప్రకటన చేయుటకు ముందుగా కాంగ్రెసు నాయకుల అభిప్రాయం అడిగి తెలిసికోవలెనని సంకల్పించినారు. ప్రకటనను గాంధిమహాత్మునకు ముందుగా రూపించిరి. ఈ రాయబార వర్గమును కాంగ్రెసుపార్టీ వర్షిం చు నా అని కాసీగారు అడిగారు. కాంగ్రెసు అభిప్రాయమేమిటో తెలిసికోవలెనంటే, ఆజాదుగాని, నెహ్రూగారిని అడగవలసినదని గాంధీజీ ప్రత్యుత్తరమిచ్చాడు.

ఆజాదు నెహ్రూలతో కాసీగారు సంభాషించి ఆ విషయమై వారి అభిప్రాయమును కాసీగారు తెలిసికొనిన పిమ్మటనే పెథిక్‌లారెన్సుగారు పార్లమెంటులో ఆ ప్రకటన చేసిరట.

గాంధిజీ ఆరోగ్యం

గాంధిజీని యివ్వాళ బి. సి. రాయ్, సుశీలానాయర్ పరీక్షచేశారు. గాంధిజీ ప్రాతఃకాల వాహ్యాళికి బయల్దేరారు. గాంధిజీ సోమవారంనాడు సాయంత్రం 6-15 గం (బెంగాలీ టైమ్) వైస్రాయి వేసెల్‌సు ప్రభుత్వభవనంలో కలుసుకుంటారు.

ఆజాద్ హింద్ ప్రభుత్వస్థాయి

(1-వ పేజీ తరువాయి)

మోకాళ్ల సంపూర్ణ ఉపన్యాసమూ నాకు గుర్తులేదు.

భూలాభాయి దేశాయి ఆ ఉపన్యాసము టోకియోలో ఉన్న అమెరికన్ లెయిజన్ ఆఫీసువారు ఇంగ్లీషులో తర్జుమాచేసి పంపించినారు అని చెప్పినాడు.

అడ్వకేటు జడ్జి ప్రశ్నకు సాక్షి ఈ విధముగా సమాధానము చెప్పినాడు. "నాకు తెలిసినంతవరకూ తర్జుమా సరిగాఉంది. జపాను భాషలో వ్రాసిందిన్ని ఇంగ్లీషులో తర్జుమా చేసిందన్నీ చూచినాను. అసెంబ్లీ ఉపన్యాసాలు అన్నీ విప్లవ భాషలలోకి తర్జుమా చేస్తారు.

ఆ ఉపన్యాసము ఉన్న డాక్యుమెంటును కోర్టువారు దాఖలు చేసకోడానికి ఒప్పుకొన్నారు.

సాక్షి ఇంకా ఈ విధముగా చెప్పినాడు:

జపాను వారి డిప్లమాటిక్ ప్రతినిధిగా ఆజాద్ హిందు గవర్నమెంటులో సూచియాను ఉంచదలచినారు. ఈ విషయము 1944 నవంబరు 26 వ తేదిన జపానువారు ప్రకటనము చేసినారు. (ఆప్రకటనములో ముఖ్యాంశము) ఆజాద్ హిందు గవర్నమెంటు నాయకుడు సుభాసబోసున్నూ జపాను గవర్నమెంటువారున్నూ అన్యోన్య సహకారమువల్ల భారతదేశాన్ని స్వతంత్రము చేయదలచుకొన్నారు. ఉభయుల సంప్రదింపుల ఫలితముగా జపాను డిప్లొమాటిక్ ప్రతినిధిని ఆజాదు హిందు గవర్నమెంటులో ఉంచదలచినారు.

ప్రాసిక్యూషన్‌వారి ప్రశ్నలకు ఈ విధముగా సమాధానము చెప్పినాడు:

ఇండియన్ ఇండిపెండెన్సు లీగును గురించి నాకేమీ తెలియదు. గుడ్‌విల్ మిషన్ సంగతి నాకు గుర్తులేదు. రసవిహారిబోసును గురించి రికార్డులలో ఏమీ లేదు. పత్రికలవల్ల ఆయన విషయము నాకు తెలియవచ్చింది.

భూలాభాయిదేశాయి వార్తా పత్రికల విషయము సాక్ష్యము కాదన్నాడు.

బాంగుకాక్ సమావేశాన్ని గురించి నాకేమీ తెలియదు అని సాక్షి చెప్పినాడు.

ఈసాక్షి అయిపోయిన తర్వాత షినిచి మట్సుమోటో అనే జపానీయుడు సాక్ష్యము చెప్పినాడు.

"తాత్కాలిక ఆజాద్ గవర్నమెంటును స్థాపించిన విషయము నాకు తెలుసును. ఆగవర్నమెంటును క్రోషియా, మంచుకో, జర్మనీ, ఇటలీ, చైనా ప్రభుత్వాలవారు అంగీకరించినారు. 1943 నవంబరు 6 తేదీ టోకియోలో జరిగిన గ్రేటర్ ఈస్ట్ ఏషియా సేమన్సు వారి సమావేశానికి హాజరు అయినాను. జనరల్ టోజో ఉపన్యాసము ఇచ్చినాడు. ఆ ఉపన్యాసము నకలు కోర్టులో దాఖలు అయింది. అది సరి అయింది.

అండమాను నికోబారు ద్వీపాలను ఆజాద్ గవర్నమెంటువారికి ఇవ్వవలసినదని ఉత్తరువయిందీలేదీ స్వయముగా తెలియదు, కాని ఉత్తరువులు అయిఉండవలెను.

ప్రాసిక్యూషన్‌వారికి సాక్షియిచ్చిన సమాధానాలు.

ఇండియన్ ఇండిపెండెన్సు లీగుతో నాకు సంబంధములేదు. నేను బ్రిటీషిరోజ్ (ఒడంబడికల కార్యాలయము) డయిరెక్టరును. జపాను విదేశాంగశాఖవారికి ఇండియన్ ఇండిపెండెన్సులీగుతో సంబంధము ఉంది. అయితే ఆసంబంధాన్నిగురించి నాకు తెలియదు.

ప్రాసిక్యూషన్‌వారి ప్రశ్న: యుద్ధానికి పూర్వము ఇండియన్ ఇండిపెండెన్సు లీగును జపానువారు ప్రోత్సహించినారా?

సాక్షి: నాకు సుతరామూ తెలియదు.

ప్రశ్న: ఈ విషయాలు తెలుసుకోడము మీడ్యూటీకాదా?

సాక్షి: నా డ్యూటీకాదు.

ప్రశ్న: యుద్ధానికి పూర్వము చాలా కాలమునుంచీ హిందూదేశములో అశాంతి కలగజేయుడము జపానువారి పద్ధతికాదా?

సాక్షి: అటువంటి పద్ధతినిగురించి నాకేమీ తెలియదు.

ప్రశ్న: రసవిహారిబోసు జపానులో ఉన్నసంగతి మీకు తెలుసునా?

జవాబు: తెలుసును.

ప్ర: యుద్ధానికి పూర్వము ఆతడు జపానులో ఎంతకాలమునుంచీ ఉన్నాడు.

జ: చాలా సంవత్సరాలనుంచీ ఉన్నాడు. ఎన్ని సంవత్సరాలో నాకు తెలియదు.

పోర్చుగీస్ ఇండియా కొత్త గవర్నర్ జనరల్

లిస్బన్, డిసెంబరు 8: పోర్చుగీస్ వలసరాజ్యశాఖ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జోస్టాసిల్వెస్ట్రీ జపాను పోర్చుగీస్ ఇండియాకు గవర్నర్ జనరల్‌గా నియమించారు.

ఇండోనీసియాలో భారతసైనికుల జోక్యం

అసెంబ్లీలో ప్రతిపాదనకు రంగాగారి అడ్జర్నమెంట్ తీర్మానం

ఢిల్లీ, డిసెంబరు 7: ఎన్నికలుకాగానే జనవరి 21 తేదీని సమావేశము కానున్న కొత్త ఢిల్లీ అసెంబ్లీలో ప్రొఫెసరు రంగాగారు యీక్రింది నాలుగు అడ్జర్నమెంటు తీర్మానములను ప్రతిపాదింప దలంచి నుండుగ తెలియజేసిరి.

(1) నవంబరు 10 తేదీని అటుతర్వాత సు పౌరబలమును బ్రిటిషుసేనలు ముట్టడించినప్పుడు ఆ ముట్టడిలో భారతదేశ పటాలములను ఇండియా ప్రభుత్వమువారు ఉపయోగపరచుట చాలా నింద్యము, 2. ఇండోనీషియనుల స్వాతంత్ర్యోదయమును అణచివేయుటకై అనటి బ్రిటిష్‌సేనలకు సహాయంగా భారతీయ పటాలములను పంపినందుకు యీ సభవారు ఇండియా ప్రభుత్వమును తీవ్రముగా ఖండించుచున్నారు.

3. ఇండోనీషియాలోను, ఇండోచైనాలోను బ్రిటిష్ గవర్నమెంటువారు చాలా కఠినచర్యలను అవలంబిస్తూఉంటే, ఇండియా గవర్నమెంటువారు అట్టి చర్యలకు సహాయనిరాకరణము చేయకుండినందుకు యీ సభవారు తీవ్రంగా ఖండించుచున్నారు.

4. ఆజాదు హిందుభోజు సైనికోద్యోగులపై నేరారోపణలుచేసి న్యాయవిచారణలు చేయుచున్నందుకు యీ సభవారు గర్హించుచున్నారు. యుద్ధావసర విప్లవస్తులు తొలగిపోయిన పిమ్మటకూడా ఢిల్లీ అసెంబ్లీ సభతో సంప్రతించకుండా ఇట్టి నేరవిచారణలను జరుపుట అక్రమము.

నేను సుభాషబోసును ఎరుగుదును. 1948 ఏప్రిల్ మాసములో చూచినాను. బోసు జర్మనీనుంచి వచ్చినాడు.

ప్ర: జర్మనీనుంచి ఆయన్ను జపానువారు పిలిపించినారా?

జ: సుభాస్ బోసును జర్మనీనుంచి జపాను పంపించడానికి జపాను గవర్నమెంటువారు ఏర్పాట్లు చేసినారు.

ప్ర: ఎందుకు జపాను గవర్నమెంటువారు ఏర్పాట్లు చేసినారు?

జ: హిందూదేశ స్వాతంత్ర్యానికి సుభాసుబోసు పాటుపడుతున్నాడు. అతను జపానుకు సాయము చేస్తాడనీ జపాను ఇండియా స్వాతంత్ర్యముకు సాయము చేయవచ్చుననీ అనుకొన్నారు.

సుభాషచంద్రబోసు 1943 ఏప్రిలులో జర్మనీనుంచి జపానువచ్చాడు. ఒకమాసము టోకియోలో ఉన్నాడు. తాత్కాలిక స్వతంత్రభారతప్రభుత్వాన్ని ఆయన స్థాపించబోతున్నాడని అధికారరిత్యా తెలుసును. దానికి ఆయన నాయకుడు అవుతాడని జపాను గవర్నమెంటు ఆగవర్నమెంటును అంగీకరించి సాయముచేస్తుందనీ తెలుసును. జపానుయుద్ధానికి సాయముచేస్తారని ఆగవర్నమెంటును జపానువారు అంగీకరించవలసినారు. ఆగవర్నమెంటును అంగీకరించవలసిందని జపాను తన మిత్రరాజ్యాలను కోరింది. వారందరున్నూ అంగీకరించినారు."

భూలాభాయి ఎగ్జామినేషన్‌లో ఒకే ఒక ప్రశ్న సాక్షిని అడిగినాడు.

ప్రశ్న: ఇండియా విషయములో జపానువారి యుద్ధాశయాలు ఏమిటి?

సాక్షి: ఇండియాను స్వతంత్రము చేయడమే జపానువారి యుద్ధాశయము.

ఇంతటితో ఈగోజాకు కోర్టు చాలించినారు. కేసుకోర్టు తిరిగి ఆరంభము అవుతుంది.

పరిషియాలో విప్లవ విజృంభణ

1 వ పేజీ తరువాయి

జీతాలు చాలా తక్కువ. ప్రభుత్వాధికారులయిన వారు ఎంత తియ్యని కబుర్లు చెప్పినప్పటికీ దేశంలో ప్రజలు చాలా అవస్థలపాలైయున్నారు. ప్రజల కష్టములనుతొలగించుటకు 100 చిత్తుచట్టములు పరిషియా పార్లమెంటులో ప్రతిపాదింపబడి యున్నవి. కాని వాటిని లక్ష్యం చేసేవారు లేరు. పరిషియా పార్లమెంటు (మెజిలిస్) సమావేశం జరుగుటకు సగం మంది హాజరు కావాలి. కాని, ఈ సభ్యులలో చాలా మంది ధనికులుగీభూస్వాములు-వారుతరచుగైరహాజరవుతారు. అందువల్ల ఆ చిత్తుచట్టముల గతి చూచేవారులేరు. ప్రజలదుర్గతి యీ స్థితిలో ఉండగా, పరిషియా ఉత్తర ప్రాంతంలోని విప్లవకారులకు ఆయుధాలు బాగా సప్లయి చేయబడుచున్నవి. అందువల్ల యీ విప్లవము బాగా విజృంభించి పరిషియా దేశం కూడా దాటి యితర ప్రాంతములకు కూడా వ్యాపించవచ్చు.

కార్యవర్గం

1 వ పేజీ తరువాయి

రాష్ట్రపతి ఆజాద్ పత్రికలవారితో మాట్లాడుతూ ఇట్లా అన్నారు:

ఇవ్వాళ వర్కింగు కమిటీవారు వచ్చి బాదమంచి వచ్చిన రాయబారవర్గాన్ని కలుసుకున్నారు. రాయబారవర్గం తెలియచేసిన విషయాలను విచారించడానికి యేర్పాట్లు జరుగుచున్నాయి.

పంజాబు శాసనసభకు కాంగ్రెస్ అభ్యర్థుల్ని నియమించే విషయంలో, అక్కడి తగాదాలు పరిష్కారమైన తర్వాత పంజాబు రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు మౌలానా దావూద్ ఘజ్నవీయే అభ్యర్థులను నిర్ణయిస్తాడు. ఆయనే ఆపని చేయాలని వర్కింగుకమిటీ కేంద్రసంఘాధ్యక్షుడు పటేలుతో నేను నిర్ణయించాను.

ఎలెక్షను ప్రణాళిక విషయమై ఇవ్వాళ సూలంగా చర్చించాము. ఇవ్వాళ కొందరు నాయకులు ఆజాద్ హింద్ ఫౌజ్ సభలో పాల్గొనవలసి వుండవలసి రేపుకూడా చర్చ జరుగుతుంది.

నియమావళి విషయమై యేర్పడిన ఉపసంఘంవారి నివేదిక యింకా అసంపూర్తిగానే ఉంది. ఒకవేళ అది పూర్తి అయినా ఈసమావేశాలలో అనివేదికనుగురించి చర్చ జరగడం కష్టం.

కాంగ్రెస్ వారందరూ ఎలెక్షను పనులలో మునిగివుంటారు. కనక యిప్పట్లో ఎ. ఐ. సి. సి. సమావేశం జరపడంకష్టం.

ఆజాద్ హింద్ ఫౌజ్ సహాయ సంఘం

వర్కింగ్ కమిటీ ఏర్పరచిన ఆజాద్ హింద్ ఫౌజ్ సహాయసంఘంలో 12గురు సభ్యులున్నారు. సర్దార్ పటేల్ అధ్యక్షుడు. శ్రీ ప్రకాశ కార్యదర్శి. పండిత జవాహర్‌లాల్ నెహ్రూ, కృపలానీ, శరచ్చంద్రబోస్, రఫీ అహమ్మద్ కిద్వాయి, రఘునందనశరణ్, కుర్షీద్ నారీమన్, రావు సాహెబ్ పట్వర్ధన్, సర్దార్ ప్రతాప్ సింగ్, బొంబాయిలోని ఆ. హిం. ఫౌజు కమిటీ ప్రతినిధి ఒకరూ సభ్యులు.

బెలూచిస్థాన్ అంజుమానే వతన్ వారు కాంగ్రెస్ వార్షిక సమావేశానికి ఇద్దరు ప్రతినిధులను పంపవచ్చునని కూడా తీర్మానించబడింది.

బర్మా మలయాలలో భారతీయుల ఇబ్బందులు

బర్మా మలయాలలోని భారతీయులను అక్కడి అధికారులు సరిగా చూడడం లేదనీ, చాలామంది భారతీయులను అరెస్టుచేయడం, ఇంటరన్ చేయడం జరిగిందనీ, డిఫెన్సు చర్యలు ఏమీ తీసుకోబడలేదనీ ఈ పరిస్థితి దుస్సహంగా ఉన్నదనీ, వారినిగురించి ఏమీ తెలియకుండా ఉండడంవల్ల భారతదేశంలో ఉన్నవారి బంధువులు చాలా ఆదుర్దాపడుతున్నారనీ, ఆ దేశాలలోని భారతీయులు డిఫెన్సు సంఘాలూ, సహాయ సంఘాలూ ఏర్పరచుకొని తమకూ తమతోటి వారికి సహాయం చేసుకోవాలనీ హెచ్చరిస్తూ వర్కింగ్ కమిటీ తీర్మానించింది. ఆ కమిటీలు భారతదేశంలోని డిఫెన్సు సహాయ సంఘాలతో సంబంధం పెట్టుకోవాలని కూడా కమిటీ సూచించింది.

దక్షిణాదివారి రాయబారం

తమిళనాడు కాంగ్రెస్‌వాదులు 6 గురు డాక్టర్ టి. ఎస్. ఎస్. రాజన్ నాయకత్వాన ఇవ్వాళ వర్కింగ్ కమిటీవద్దకు రాయబారం వెళ్లి, తమిళనాడు కాంగ్రెస్ కమిటీకి సంబంధించిన 'వాస్తవ' స్థితి తెలియచేశారు.

తమిళనాడు కాంగ్రెస్ పార్టీతరఫున తగిన అభ్యర్థులను యెంచుకునేందుకుగాను రాష్ట్రీయ పార్లమెంటరీ బోర్డును ఏర్పర్చాలన్న విషయమైకూడా వారుచర్చించారు.

ఈ రాయబారవర్గం మహాత్మాగాంధిని కూడా కలుసుకొన్నారు. చక్రవర్తుల రాజగోపాలాచారిగారు కాంగ్రెస్‌లోకి రావడానికిగల ఆటంకం తొలగించాలనీ, ఆయనను వర్కింగు కమిటీలో చేర్చుకోవాలనీ కాంగ్రెస్ హైకమాండ్‌ను అర్థించడం ఈరాయబారవర్గం వారి పని.

అ. హిం. ఫౌజ్ ప్రశంస

1వ పేజీ తరువాయి

ఇప్పుడు 'క్విట్ ఆసియాగా, మారుతున్నది అది లేకపోతే ఆసియాలో స్వాతంత్ర్యం ఉండదు. ఆసియా, భారతదేశాలకు సంబంధించినంతవరకూ ఇంకా యుద్ధం ముగియలేదు. భారతదేశం స్వతంత్రం అయేవరకూ ఈ యుద్ధం ముగియదు. మనకు కావలసింది శాంతి. అశాంతి కాదు. మన కోరికల కనుగుణమైశాంతి కావాలిభారతదేశంలో బ్రిటిషుప్రభుత్వం సాగడానికి మనం ఇక ఎంతమాత్రం సహించరాదు. విదేశ ఆధిపత్యం అంతం కావాలి.

నెహ్రూ ఉపన్యాసం

అహింసాపోజు భారత స్వాతంత్ర్యం కోసం సాహసంతో పోరాడింది. పోరాటంలో అనేకులు చనిపోయారు. స్వాతంత్ర్యంకోసం వారు చేసిన త్యాగానికి నా జోహార్లు. ఈనేత ఈదంతంవల్ల మనకు ఒక గొప్ప గుణపాఠం లభించింది. స్వాతంత్ర్య పోరాటం సాగించేవారికి క్రమశిక్షణా, కట్టుబాటూ, ఐక్యతా ఎంతఅవసరమో వారుతమ చరణాలో పెట్టి చూపారు. మత సమస్యను వారు పరిష్కరించేశారు. ఇందుకే మనం వారికి జోహారులర్పించాలి. వారి నాయకుడు సుభాస చంద్రబోసును మనం గౌరవించాలి. సుభాషబాబు మొదట్నించి భారత స్వాతంత్ర్య యోధుడే. ఇటీవల ఆతడు గొప్ప వ్యవస్థాపకు డనిపించుకున్నాడు. వివిధ మతస్థుల వారిలో ఐక్యత ఏర్పడ్డగలిగాడు. ఇది మన కొక గుణపాఠం.

కాంగ్రెసు నాయకులతో సంప్రతింపులు

ప్రభుత్వ ప్రకటన

ఢిల్లీ, డిసెంబరు 8: వైస్రాయి భవనములనుండి నేను యీక్రింది ప్రభుత్వప్రకటన చేయబడెను.

బెంగాల్ గవర్నరు గారు గాంధీ మహాత్ముని తో జరుపుచున్న సంభాషణల గూర

టెండర్లు కావలెను

కృష్ణాజిల్లాబోర్డు ప్రాథమిక పాఠశాలలకు కావలసిన ఫుట్‌మాట్లు

రు. 8000-0-0 కిమ్మతు గల కొయ్యసామానులు సప్లయిచేయుటకు సీల్డ్ టెండర్లు 20-12-45 సాయంకాలము నాల్గుగంటలలోగా తీసికొనబడును. వివరములకు మచిలీపట్టణము ఫారములకు ఒక్కరూపాయి ఫీజుతో గ్రాహకులగు మా ఆఫీసునుండి పొందగలరు.

కృష్ణాజిల్లాబోర్డు ఆఫీసు, చిలకలపూడి. 2-12-45. — ప్రెసిడెంటు, డిస్ట్రిక్టుబోర్డు, కృష్ణా.

అమ్మకము

మావద్ద తయారైన చెరకు గానులు (కంప్లీటు)న్ను, చెరకు గానులు అడ్డాలు (రోళ్ళు)న్ను-బందరు పేటరన్ మెర్లరు రోళ్లున్ను, చెరుగు రాట్నములు, పప్పురాట్నములు అమ్మకమునకు సిద్ధముగా యున్నవి. హైరుబాగ్స్, వాటరు జాకట్లు, యింజనుసామానులు, మిల్లుసామానులు, వెంటవెంటనే తయారుచేయబడును.

నేషనల్ ఇంజనీరింగ్ వర్క్సు, చోడె అప్పారావు, కాకినాడ.

మీ గుండెలోగల పైత్యమును ప్రకోపించుము

రసభస్మమును వాడ నవసరము లేదు. మీ పడక నుండి బలముతోను ఉత్సాహముతోను దుముకగలరు.

ప్రతిదినము మీ లివరులో నుండి రెండు పింటుల పైత్యరసము ప్రేగులలోనికి ప్రవహించుచుండవలెను. ఈ పైత్యరసము ధారాళముగా ప్రవహించనియెడల, మీరు తిన్న ఆహారము జీర్ణము కాదు. అది ప్రేగులోనే మిగిలిపోవును. అందువల్ల విషేచన సర్జక మేర్పడును. దేహమంతయు విషమయమై వీరసము నిస్సత్తువ యేర్పడి ప్రపంచము దుర్భరముగా తోచును.

బేచిమందులు తాత్కాలిక సుఖమునే కలిగించును. ప్రేగులు కదిలినంత మాత్రమున అస్వస్థత తొలగిపోదు. ఈ రెండు పింటుల పైత్యరసము లివరులో నుండి ప్రేగులలోనికి ధారాళముగా ప్రవహించుటకు కార్టర్సు మాత్రలు ఉపయోగించును. అందువల్ల మీకు మంచి చురుకుదనము కలుగును. ఇవి సిరసాయకరమైనవి. నెమ్మదిగా పనిచేయును. అయినను పైత్యరసప్రసారమునకు అద్భుతముగా పని చేయును. ప్యాకేజి మీద కార్టర్సు లిటిల్ లీవర్ పిల్సు (Carter's Little Liver Pills) అను పేరు గమనించి కొనుడు. ఇతర నుండులను వాడవద్దు.

CARTER 37

అతనిని నిరాశ చేరుకున్నారు

లివరు వ్యాధి తీవ్రదశలోనున్నప్పటికీ ఏ పిల్ల ప్రాణమూదక్కదని అనుకోరాదు. తెలియకనో, అశ్రద్ధవలననో లేక సరియైన చికిత్సలేకనో పిల్ల దుస్థితి చెందటంతోపాటు లివరుగట్టి పడటం, లివరుప్రదేశంలోనొప్పి, ఉష్ణోగ్రత, వసికర్లు (ఇందువలన మూత్రము, కళ్లు, దవడలు పసుపువర్ణగా వుండుట), పొత్తికడుపులో నీరుచేరటం, పొత్తికడుపు పెద్దదికావటం, పొత్తికడుపు నరాలు ఉబ్బటం. కాళ్లు చేతులు, ముఖం, వాచటం ఈ మొదలైన లక్షణాలు కలుగుచున్నప్పుడుకూడ సరియైన శ్రద్ధతీసుకుని జమ్మివారి లివర్‌క్యూర్ "కాంప్లికేటెడ్" వాడినట్లయితే ప్రాణరక్షణకు అవకాశములున్నవి. వేలకొలది పిల్లలను దుర్యుద్ధవాతనుండి రక్షించటానికి జమ్మివారి లివర్‌క్యూర్ 36 సంవత్సరాలు పైగా ప్రఖ్యాతిగడించినది. పసిపిల్లల లివరు & స్ప్లీను వ్యాధులకు ఇదే దివ్యౌషధమని చెప్పటం అతిశయోక్తికాదు.

జమ్మి వారి **లివర్‌క్యూర్**

జమ్మి వెంకటరమణయ్య & సన్స్, మైలాపూరు — మద్రాసు.

బ్రాంచీలు — బొంబాయి — కలకత్తా — లాహోర్ — ఢిల్లీ — విశాఖపట్టి — బెజవాడ — విజయనగరం. J. 56

శ్రీ అమ్ముస్వామినాథన్ గౌరవార్థం విందు

ప్రకాశం, సాంబమూర్తి, నాడార్‌గార్ల అభినందనాలు

చెన్నపురి, డిసెంబరు 8: శాసనసభకు ఎన్నకోబడిన శ్రీమతి అమ్ముస్వామినాథన్, యస్. బి. ఆదిత్యన్ గార్ల గౌరవార్థం నిన్న సాయంత్రం శ్రీ బులుసు సాంబమూర్తిగారు మైలాపూరు స్వగృహములో అల్పాహారవిందు చేశారు. అభినందన సభకు శ్రీ ప్రకాశంపంతులుగారు అధ్యక్షత వహిస్తూ శ్రీమతి అమ్ముస్వామినాథన్‌గారి విజయం 40 కోట్ల భారత ప్రజా విజయమన్నారు. శ్రీ కామరాజ నాడార్ గారు భారతదేశ దాస్యబంధం పోయేదాకా మన స్వాతంత్ర్య పోరాటం సాగుతూ ఉంటుందని, ఈ ఎన్నికలవల్ల బ్రిటిషువారు ఈ దేశంనుంచి వెళ్లిపోవాలనే భారతీయుల నృఢ సంకల్పం వెల్లడైందన్నారు.

శ్రీమతి కడప రామసుబ్బమ్మగారు జస్టిస్ అభ్యర్థికి డిపాజిట్లు పోనందుకు విచారాన్ని వెలిబుచ్చుతూ, కాంగ్రెసు నెదిర్చినవారంతా దేశద్రోహులేనన్నారు. శ్రీ పెరుమాళ్ గారు వర్కర్లగ్ తరఫున శ్రీ అమ్ముస్వామినాథన్ గారికి గాంధీ చిత్రం గల ఒక పళ్లెమును బహూకరించారు.

శ్రీ భాగవతుల లక్ష్మీనారాయణగారు ఎన్నికలవల్లా, మంత్రివర్గాలవల్లా స్వరాజ్యంరాదనీ, పోరాటం జరిపితేనేగాని స్వరాజ్యంరాదన్న మాటవస్తువరాదనీ, నాయకత్వంకోసం ప్రజాప్రతినిధులు పోట్లాడుకోవటంమానేసి స్వరాజ్య సమరానికే దోహదంచేసే మార్గం ఆలోచించాలనీ ఎన్నికలయ్యాక వర్కర్లను మరచిపోక వారినోకంట కనిపెట్టాలనీ చెప్పారు.

శ్రీప్రకాశంగారు మాట్లాడుతూ స్వరాజ్యాన్ని తెచ్చేది నాయకులుగాదనీ, ప్రజలే అనీ తాము పదేపదే చెబుతున్నామనీ, తమవిజయానికి తోడ్పడిన వర్కర్లను నైతిక బలాన్నిచ్చిన ప్రజలను మరిచిపోతే ఆమంత్రులకన్న మహామూఢమంత్రులు మరొకరుండరన్నారు. ఆ రాకలితో, వంటినిండా గుడ్డలేక పీనుగుల్లో తిరిగే అభాగ్యుల సంగతి మీరువలేమనీ, 20 ఏండ్లుగా కాంగ్రెస్ గాంధీగారు చెప్పిన 'శిక్షణ' ప్రకారం నడుచుకుంటూనే యింత మహాసంస్థ అయిందనీ అన్నారు. అందువల్ల ఎవరైనా సరే 'శిక్షణ' 'శిక్షణ' శిక్షణ అన్న మాటను మరవరాదన్నారు.

శ్రీమతి అమ్ముస్వామినాథన్‌గారు కృతజ్ఞతను వెల్లడిస్తూ 1942 సం॥లో ప్రభుత్వమూ, ప్రజాసూడా నగరాన్ని వదలివెళ్లిన రోజుల్లో నగరపాలనగూర్చి, ఇతర విషయాలనుగూర్చి ఈ గృహంలో శ్రీ సాంబమూర్తిగారితో చర్చించేవారమనీ, ఆ రోజులు మరవలేమనీ, శాసనసభల ద్వారానే స్వరాజ్యం వస్తుందని తాము నమ్మటంలేదనీ అయినా తమపరిధి యథాశక్తిన సేవచేస్తామనీ చెప్పారు.

కేంద్రశాసనసభకు పోటీ లేకుండా 'ఎన్నకోబడిన శ్రీ యస్. బి. ఆదిత్యన్ గారు తమలాంటి ఊరూ, పేరూ లేని కుర్రవాణ్ణిపెట్టి కాంగ్రెసు గెలిచిందంటే కాంగ్రెసు ప్రజల హృదయాల్లో ఎల్లాగుప్రతిష్ఠితమైపోయిందో తెలుస్తోందనీ, శాసనసభలద్వారా స్వరాజ్యం వస్తుందని నిరాధించగలమనే నమ్మకం తమకులేదనీ, ప్రజలంతా బ్రిటిషువారిని 'ఈ దేశం వదలిపొండి' అని ముక్తకంఠంతో చాటే శక్తి పెంచుకోవాలన్నారు.

బ్రా॥ రాజా నరసింగరావుగారు హిందీలో ఆదిత్యన్, అమ్ముస్వామినాథన్ గారల నభినందిస్తూ పద్యాలు పఠించారు.

శ్రీ సాంబమూర్తిగారు తమ గురుపత్ని అయిన అమ్ముస్వామినాథన్ గారి విజయానికి మైలాపూరు వర్కర్లతరఫున ఈ అల్పవిందు చేశామనీ ఆడవాళ్లకు రిజర్వుచేసిన ఆరు స్థానాలే గాక వచ్చే ఎన్నికల్లో రాష్ట్ర శాసనసభలలో సగానికి సగం స్థానాలు ఆడవారికి ఇవ్వటం మంచిదనీ, కనీసం జిల్లాకు ఒక్క స్త్రీనైనా తప్పక నిలబెట్టాలనీ, ఉభయ రాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షులకూ ఇదే తమహితవనీ చెప్పారు.

శ్రీ ప్రకాశంగారు ఈ శాసనసభలు మామూలు శాసనసభలు కావనీ, ఒక మూలన తేజంతో ఉన్న వన్న సంగతి మరువరాదని హెచ్చరించారు.

ఆంధ్ర మహిళాసభ విద్యార్థినుల మంగళ గీతాలతో సభముగిసింది.

కుట్టిన గుడ్డలు పోస్టులో పంపవచ్చు

పంచలు, చీరలు, చద్దరాలు, పిచోరీలు కావటంవంటి కుట్టిన వస్త్రాలు పోస్టులో పంపవచ్చునని మాలు వస్త్రాల కంట్రోలు ఆర్డరును ప్రభుత్వంవారు సవరించిరని, దేశం 1 తేదీ ఇండియా గజెటులో ప్రకటించిరని సెక్రటరీయులు కమిషనరు గారు తెల్పుచున్నారు.



ఆస్ట్రేలియా, భారత క్రికెట్ జట్టుకు మద్రాసు కార్పొరేషన్ సన్మానం.

పార్లమెంటరీ రాయబారాన్ని 'ఖడేరావ్' అనాలి

ప్రకాశంగారి ప్రకటన

చెన్నపురి, డిసెంబరు 7: "పార్లమెంటరీ రాయబార మనేది నట్టి బులిబుచ్చకం. ఈ ఎన్నికలు జరిగే సమయంలో ఇల్లాంటి రాయబారాలు పంపుతూ బ్రిటిష్ మంత్రివర్గమూ, భారత కార్యదర్శి వృథా కాలహరణం చెయ్యగూడదని కాంగ్రెసూ, భారతవర్షమూ బ్రిటిషు వారికి నచ్చచెప్పకాలి" అని ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షులు శ్రీ టంగుటూరు ప్రకాశంపంతులుగారు ఆంధ్రపత్రిక ప్రతినిధి పెథిక్ లారెన్సు ప్రకటనను గూర్చి అడగ్గా చెప్పారు.

శ్రీ ప్రకాశంగారు యిల్లా చెప్పారు:- దౌర్జన్యానికీ, బెదరింపులకూ మేము లొంగేది లేదని భారత కార్యదర్శి బింకంగా మాట్లాడ్డం సబబుగా లేదు. ఎన్నికలయ్యాక రాజ్యాంగనిర్మాణ సభద్వారా భారతదేశం స్వరాజ్యాన్ని నిర్మించుకొనేట్లు చేశామని ఒకవంక చెబుతూ, మరోవంక బలప్రయోగానికీ, బెదరింపులకూ మేము జంకేవాళ్లం కాదంటున్నారు. ఎవరూ ఇంకా బెదిరించనిదే! బెదిరిస్తూన్నారనే భయప్రపంచంలో ప్రవేశించి అటువంటి మాటలు పలకటం అవివేకమూ, అయుక్తమూ. ఎన్నికలూ, రాజ్యాంగ నిర్మాణ సభా వ్యవహార పర్యంతమూ బ్రిటనుకూ, భారతదేశానికీ తగూకు కారణంలేదు. భారతీయులు తమ రాజ్యాంగాన్ని తాము నిర్మించుకొని బ్రిటనుకులాంఛనంగా పంపించడమూ వారు తు, చ, తప్పకుండా అంగీకరించడమూ జరగాలి.

ఆ సమయంలో బ్రిటను అందుకు అంగీకరించకపోతే వారికీ మనకూ పోరాటం వచ్చే సమయం అది. ఈ కార్మిక మంత్రివర్గాన్ని నేను అర్థంచేసుకున్నంతవరకూ మనమాటకు ఎదురుచెబుతారనే భయం నాకులేదు. ఒకవేళ 'నహీ' అంటారో, పోరాటం అని వార్యమే అవుతుంది. అయితే ఆ పోరాటం ఏ స్వరూపానవస్తుందో బ్రహ్మదేవుడుగూడా ఇప్పుడు చెప్పలేడు. ఎన్నికలు జరగాలని చెప్పి ఎన్నికల వేళలో ఇల్లాంటి అప్రాచ్యపు ప్రసంగాలు చెయ్యటం, భారత కార్యదర్శికీ, ఏ బ్రిటిషువాడికిగానీ, పాడిగాదు.

ఇండోనేషియా స్వతంత్ర సమరంలోనూ, భారతజాతీయ సైన్యము ఎడలా, బ్రిటిషువారి వైఖరిని భారతనాయకులు ఎంతో గర్హిస్తున్నారు. 1920 నాటి భారత వర్షానికీ 1945 నాటి భారతదేశానికీ ఎంత వ్యత్యాసంఉందో ప్రజలు ఎంత దృఢ సంకల్పులయ్యారో, భారతనాయకులకుప్రకటనల చూస్తేనే తెలుస్తుంది. అహింసాస్త్రంతో పాతికళ్ళుగా పోరాడి భారతీయుల స్వేచ్ఛానాంధ్ర కాలరాచి పసుబలంతో బ్రిటను తాను ఆధిపత్యాన్ని పైకి నిలుపుకుంటూ వస్తోంది. ఈ కార్మిక మంత్రివర్గమైనా భారతీయుల లిప్సల్ని ఎంత ఆగ్రహావేశాలై ఉన్నారో స్వతంత్రానికై భారతీయాత్మ ఎంత సతీప్రమేఉందో గ్రహించకపోవడకుంటాను. జోలీ పెథిక్ లారెన్సు అంతపరుషంగా మాట్లాడినందుకు బాధపడ్డాడు. ఎన్నికలనుంచి తుచ ముట్ట బయటబడి రాష్ట్రాల్లోనూ, కేంద్రంలోనూ స్వరాజ్యాన్ని సుప్రతిష్ఠితం చేసుకోవాలనీ, తమ రాజ్యాంగాన్ని తాము నిర్మించుకోవాలనీ భారతీయులెంతో ఉబలాట పడుతున్నారు. దీనికి అడ్డు భారతదేశంనుంచి వచ్చినా బ్రిటనునుంచి వచ్చినా ఎదిరించి నిర్మూలించటానికి భారతీయులు ఎంతమాత్రం వెనుకంజవెయ్యరు. ఈ సంగతి బ్రిటనూ, భారత కార్యదర్శీ గ్రహించగలగాలి.

ఈ సమయంలో పార్లమెంటరీ రాయబారాన్ని పంపటం అవసరం; అప్రస్తుతం. ఈ రాయబారవర్గం తమదేశంకదలి ఇతరుల అడుగుపెట్టనవసరంలేదు. తమదేశంలోనే ఉండి ఇండియా ఈ ఎన్నికల పోరాటంలోంచి ఎల్లా బయటకు వస్తుందో, తర్వాత ఎల్లారూపుతీర్చుకుంటుందో చూడవచ్చు.

తిరిగి కాంగ్రెసు ఉద్యమం

ప్రజానీయుక్త సభానిర్ణయం నిరాకరించినచో

ప్రకాశంగారి సూచన

మదరాసు, డిసెంబరు 9: కాంగ్రెసు అభ్యర్థులను ఎన్నుకొనిన ఓటరులను అభినందించుటకు ఉభయ కాంగ్రెసు సంఘముల యాజమాన్యమున రాయచేటలో జరిగిన బహిరంగసభకు టి. ప్రకాశంగారు అధ్యక్షత వహించిరి.

ప్రకాశంగారు రుపన్యసించుచు, జస్టిసు అభ్యర్థి పి. బాలసుబ్రహ్మణ్యం ముదల్యారు గారు ఓడిపోయిన తరువాత, తాను ప్రకటించిన జాతి భేద ప్రత్యేక సంఘాభిమానానికి ఓటరులు స్వస్తి చెప్పిరని ఒప్పుకొనుట డా॥ అంబేద్కరువంటివారికళ్లు తెరవగలదనిరి. డా॥ అంబేద్కరుగారు తానే కాంగ్రెసువారిని అరెస్టుచేయమని 1942 లో ప్రభుత్వానికి సలహా చేసితినని ఒప్పుకొనుట భారత జాతీయాభిమానమును అణచివేయ నెవ్వరికి సాధ్యంకాదని, వైస్రాయి సలహాదారుడగు ఆబొట్టుడు తెలుసుకొనుగాక. మనం స్వరాజ్యసౌధం నిర్మించినచో 1942 లో ప్రాణత్యాగం చేసిన వేలాభిమానుల గోరీలే పునాదులుగ నుండును. ప్రజానీయుక్తసభలో స్వరాజ్య స్వరూపం నిర్ణయములను ప్రభుత్వం వారంగీకరించకపోతే అపుడు తిరిగి స్వాతంత్ర్య సమరం ఆఖరుసారి జరుగవలసియుంది. అని చెప్పిరి.

ఆ. హి ఫౌజు సైనికులు మదరాసు మీదుగా పోవువారికి సహాయం చేయుటకు సి. యు స్తరంగ మదల్యారుగారి అధ్యక్షతను ఒకసంఘం ఏర్పడెనని ప్రకాశంగారు ప్రకటించిరి

ఎం. భక్తవత్సలంగారు ఎస్. రామనాథనుగారు తమిళనాడు కాంగ్రెసులో ప్రత్యేక సంఘాభిమానాలు కలవని చెప్పిన దానికి బదులుచెప్పుడు, వారిని రుజువు చేయమని సవాలుచేసిరి. సమయానికి పదవులకై కాంగ్రెసులో చేరేవారు కాంగ్రెసునకు మానికలుగ తయారగుదురనియు, యిటీవల జరిగిన ఎన్నికల ఫలితం ఆమాటే రుజువుచేసిందనియు చెప్పిరి.

బులుసు సాంబమూర్తిగారు, మహాత్మా గాంధిగారేమానవకోటి స్వాతంత్ర్యాదర్శమునకు మూలపురుషునియు, స్వాతంత్ర్యరాష్ట్రాల ప్రపంచ సమాఖ్యకు తక్కువదేదీ అంగీకరింపరాదనియు, ఇండియాకు సంపూర్ణ స్వాతంత్ర్యమెగాని యింకేవి చాలవని చెప్పిరి. వందనములతో సభముగిసెను.

సభ ముగింపు సమయమున ఆ. హిం. ఫౌజు సహాయనిధి వసూలుచేయబడెను. ప్రకాశంగారు రూ 100 యిచ్చి వసూలు ప్రారంభించిరి. ఒకరిచ్చిన ఫౌంటెనుపెను వేలంవేయగా వి. ఎతిరాజుగారు రూ 31 లకు కొనిరి. మొత్తం 241-11-3 వసూలయింది.

ఆంధ్రవిజ్ఞాన సమితి

ఆంధ్రవిజ్ఞాన సమితి జనరలుబాడీ సభ సత్రశాల చెంకట్రామనుగారి అధ్యక్షతను జరిగినపుడు వచ్చే యేడునకు బి. రామచంద్రరెడ్డిగారు అధ్యక్షులుగను, గౌ॥ రాజమన్నారు, రా. బ. బి. నారాయణస్వామి నాయుడు, రాజారావు మురళీకృష్ణరావు, రాజా చెలికాని జగన్నాథరావు, వ. వెంకట్రాం, గూ. రామబ్రహ్మం, శ్రీమతి అమ్మన్నరాజాగారు ఉపాధ్యక్షులుగను, జె. లక్ష్మణస్వామి, కె. ఆర్ ప్రసాదుగార్లు కార్యదర్శులుగను, పి. శ్రీనివాసరావుగారు కోశాధికారిగాను, 9 గురు కార్యవర్గ సభ్యులుగను ఎన్నుకొనబడిరి. పిఠాపురం మహారాజాగారు ఆంధ్రవిజ్ఞాన సమితికి రూ 1000 విరాళ మొసంగిరి.

ఆజాద్ హిందు ఫౌజ్

ప్రకాశంగారి ప్రశంస

మద్రాస్, డిసెంబరు 7: ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘం అధ్యక్ష కార్యదర్శులు టంగుటూరు ప్రకాశం కళా వేంకటరావు గారలు ఆ. హిం. ఫౌజు వసతిగృహానికి దయచేసి అక్కడున్న ఫౌజువారితో ముచ్చటించారు. 50 మంది ఫౌజువారు విడుదలై స్వస్థలాలకుపోతూ యిక్కడ దిగారు. నాయకులిద్దరికీ ఫౌజువారు పైన్య పత్కారంచేశారు. ప్రకాశంగారు అరవంలో మాట్లాడుతూ వారి ఉత్సాహానికి సంతోషించారు. ఆ. హిం. ఫౌజుయొక్క గొప్ప ఆదర్శాలను, దేశభక్తిని, సేవాతత్పరతను, త్యాగనిష్ఠను హర్షించారు. త్వరలోనే స్వరాజ్యంవస్తుంది. అపుడు స్వతంత్ర భారతంయొక్క "జాతీయసేన ఫౌజువారితో యేర్పాటౌతుందన్నారు. స్వాతంత్ర్యంకోసం పాటుబడమని హెచ్చరించి ఉత్సాహపరిచారు.

మద్రాస్‌లో విడిదియేర్పాట్లు

ఆ. హిం. ఫౌజుకు చెందిన యీ రాష్ట్రవాస్తవ్యులు విడుదలై వచ్చేవారికి ఉపకారసహాయములు చేయగలందులకై పలుకుబడిగల సంఘమొకటి యేర్పాటైంది. ఈ సంఘంవారు మరికొందరిని జేర్చుకోవచ్చును. బ్రాడ్వేలోని 4/27 నర్సా ప్రచార సభలో ఆ. హిం. ఫౌజువారికి ప్రస్తుతంవిడిది యేర్పాటుచేశారు. ఇవ్వాళటికి 117 మంది ఫౌజువారిని కనుక్కోడమైనది. తమిళాంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘాధ్యక్షులు, మద్రాస్ నగరంలోని తమిళాంధ్ర కాంగ్రెసు సంఘాధ్యక్షులు మరి 11 గురు యీ సంఘంలో సభ్యులుగా వున్నారు.

జాతీయపతాకోత్సవం జరుపుట

పెద్దనాయకంపేటలో జి. రాజమన్నారు కెట్టిగారి అధ్యక్షతను 7 తేదీ సాయంకాలం జరిగిన బహిరంగసభయందు 25 గురు ఆ. హిం. ఫౌజుసైనికులు మిలిటరీ పద్ధతిని జాతీయపతాకమునకు వందనము లర్పించిరి. వీరు కలకత్తాలో నొకశిబిరంనుండి విడుదలై యిప్పటికుపోతూ యీ వూరు వచ్చిరి. వారిలో నొకరగు పి. అప్పనాయకు ధ్వజస్తంభంపై పతాకము పెనుగ వేసెను. తిక్కనవారు పరుగన నిలిచి, నల్గురు ముందుకువచ్చి జాతీయగీతం పాడినానక, మిలిటరీ పద్ధతిని సలాంచేసిరి.

ఎం. భక్తవత్సలం, ఎస్. పి. ఆదిత్యను, అమ్ముస్వామినాథను, గ. రంగయ్యనాయుడుగార్లు ఎల్లరు కాంగ్రెసు సభ్యులుగ చేరవలెనని హెచ్చరించుచు ఉపన్యసించిరి.

ఈ జిల్లావారి వివరాలు కావాలి

ఉ. వి. జిల్లాకాంగ్రెస్ సంఘాధ్యక్షులు గరిమెళ్ల కుమారస్వామిగారు శ్రీ కాకినాడనుంచి యిలా తెలుపుతూన్నారు. ఆజాద్ హిందూఫౌజ్ (ఐ. ఎన్. ఎ.)కు సంబంధించిన ప్రభుత్వంచే యింతవరకు నిర్బంధింపబడిన వారినిలాను విడుదలైన ఈ జిల్లావారినిగూర్చి వివరాలు కావాలి. ఎంతకాలంనుంచి నిర్బంధింపబడినదీ వారి పూర్తి చిరునామాలతో సహా జిల్లా కాంగ్రెసు కార్యాలయానికి రాయాలి.

తుపాను నష్టప్రాంతాలకు

ఇండియా ఫుడు డైరక్టరు రానున్నారు

మదరాసు రాష్ట్రమునందు బియ్యంలోటు వచ్చినందున ఇండియా ప్రభుత్వం వారిని ఎక్కువ కోటాయిమ్మని కోరియుండిరనియు, అందుకనుగుణంగా సివిలు సప్లయిసు కమిషనరు డిక్సనుగారు డిల్లీ వెళలనున్నారనియు యిటీవల ప్రకటింపబడి యుండెను.

ఇండియా ప్రభుత్వోద్యోగి (ఫుడు డైరక్టరు) సేనుగారు త్వరలో ఆంధ్ర జిల్లాలందు కలిగినష్టం చూడవచ్చునన్నారు. కనుక డిక్సనుగారు డిల్లీవెళ్లిరనియు, సేనుగారు వచ్చినపుడే నిజస్థితి నెరుకపరతురనియు తెలియుచున్నది.



ఫోటో కెమెరా

రు. 5-12 మాత్రమే

ఏ యిబ్బంది లేకుండా చక్కని ఫోటోలను తీసుకోటల్లు యీ కెమెరా అనితర సాధ్య విధానాలలో తయారు చేయబడినది. దీని వాడుటం చాల సులభం. కార్డు బోర్డులతో యీ నిజముగా అద్భుతమైన కెమెరా. మూసి నొక్కగానే శరీరం నాపను చేయబడును. కాప్సుకెమెరా, ఫిలిం, కార్డులు, రసాయనాలు విధం అన్నిటితో రు. 5-12 ప్రత్యేకరకము రు. 7-4 పోస్టింగు రు. 15/- వ్యాకింగు పోస్టేజి రు. 1/- జాబులు ఇంగ్లీషులో వ్రాయబడును.

Imperial Chamber of Science,
A. P. P. B. 61, LAHORE. A (2-29)

కురుపులను త్వరగా మాన్పుకోండి

చీముపట్టి బాధకరమైనకురుపులు పోగొట్టుకోవచ్చును:— వాటిని వేడినీటితోను, కూటికూర సబ్బు Cuticura Soap తోను కడిగి కూటికూర ఆయింటుమెంటు Cuticura Ointment ను కురుపుపైన రాయండు.





జిలెట్ బ్లేడులు

త్వరగాను, సులభముగాను, నున్నగాను, తక్కువ ఖర్చులోనున్ను క్షౌరముచేయును. జిలెట్ క్షౌరపద్ధతికి అది పూర్తివిరణ. మీకు యెల్లప్పుడు జిలెట్ బ్లేడ్లు దొరకడము దుర్లభమైతే, వాటికోసము ప్రయత్నము చేయుటకు తగినవి-తయారింపు ఇంకను మితంగానే వున్నది.

బ్లూ జిలెట్ బ్లేడ్లు 5 బ్లేడుల ప్యాకెటు ఖరీదు రు 1-0-0
"స్టాండర్డ్" జిలెట్ 12 బ్లేడుల ప్యాకెటు ఖరీదు రు 1-8-0

Gillette

చక్కని కేశముల కిటుకు

వెంట్రుకలు పొడుగ్గా అందంగా వుంచుకొనే మార్గం చాలా సులభం. స్వస్తిక్ పరిమళ కొస్టరాయిల్ వాడే వారందరికీ తెలుసీ కిటకు సున్నితమైన పరిమళంగల ఈ తైలాన్ని రోజూ మర్దనా చేస్తే సరి.

పేల్సు డిపో: 15కి లి. లాడ్జ్, జి. టి., మద్రాసు.

గృహరక్షణమును బలపరచుట.



ముందు అపాయమున్నది!

వానికి సహాయము అత్యావశ్యకము

బిడ్డల ఆరోగ్యములో చెడులక్షణము లేమైన కనుబడిన తలిదండ్రులు చాల జాగ్రత్తగా నుండవలెను. బిడ్డ అలసినట్లు, ఉత్సాహము లేనట్లు కనబడినవారికి తన పుష్టికర ఆహారము లేదన్నమాట.

వాని ఆహారములో ఏలోపమున్నను హార్లిక్స్ సరిదిద్దును. అది సకలావయవములను నరములను బలపరచును. అతిస్వల్పకాలములోనే బిడ్డ ఆరోగ్యవంతుడై, ఉత్సాహవంతుడై తమ మాటలో పొగ్గాడును. బిడ్డలకు హార్లిక్స్ ఇచ్చుట కష్టముగాను. ఎందుకనగా దీని కమ్మనివాసన బిడ్డలకు బహు నచ్చును.

హార్లిక్స్
ఇష్టము దొరకుట దుర్లభము. కొబట్టి లభించిన దానిని మీ అనుకూలముకొలది అతి జాగ్రత్తగా వాడుడు. మీకు ఎంత అవసరమో అంతే కొనుడు.

హార్లిక్స్ యొక్క కంట్రోలు రేట రూ. 3/6. దీనికన్న ఎక్కువ ఇవ్వకుడు.

DRUG PRICE CONTROL

Copyright Horlicks Ltd JWT(E)LTD.

ఒక అద్భుత సృష్టి

మ్యాజిక్ ఉంగరం

ఇది యింద్రజాల మహిమతో తయారు చేయబడినది. ఈ ఉంగరం ధరిస్తే అన్ని విషయాల్లో జయం పొందుతారు. దుష్ట గ్రహముల బాధవుండదు. దీనివల్ల యితరులు వశ్యులగుదురు. ప్రేమ, వ్యాజ్యము, వుద్యోగములలో జయము కలుగును. చాలధనము సంపాదించెదరు. ఇది అంగరక్షగా పని చేయును. ఒకసారి వాడిచూచి దీని అద్భుత ఫలితములను మొదటి రాత్రికే చూడుడు.

ధర రు. 2-4-0, పోస్టేజి అ. 12 లు.

7 (2-102)

Prof. J. P. GUPTA,

Beet No. 39, LAHORE.

బవిష్టు ఏ కారణంచేత యెంత కాలం నుంచి ఆగిపోయినా, అనుభవం గల ఒక డాక్టరుచే తయారుచేయబడిన "రతో-నియామోని" (గవర్నమెంటు రిజిస్టర్డు) మందుతో మెంజనే చర్యకుబడును. ఖరీదు రు. 3-8-0 కంట్రాక్టు అంగీకరింపబడును. సంతాన నిగ్రహము నకు "రోకిక" కాళ్ళరం రు. 5/- తాత్కాలికము రు. 2-8 వి. పి. 12 అ॥లు చేరు.

Kj. M. BHATTACHARYA
120/1/1, Upper Circular Road,
CALCUTTA.

కోళ్లరోగ నివారిణి

కోళ్లకునుకు, రోగమునకు దివ్యమైన మందు. మరియు, కోళ్లకుగలుగు సమస్తరోగములకు కుదుర్చును. 250మాత్రలుగల సీసా వెల రు 1/4 పికింగు.పోస్టేజిచేరు.వలయువారు దిగువచిరునామాకు వ్రాయుడు : కోళ్ల దొడ్డవళాల, ఆలూరు, బళ్లారిజిల్లా.

యాండుస్థాన్

ఐడియల్ ఇన్సూరెన్సు కంపెనీ లి॥
మచిలీపట్టణము.

దినదినాభివృద్ధి గాంచుచున్న దేశీయ సంస్థ.

అనుభవము, ప్రజ్ఞ కలవారికి ఏజన్సీ మంచి లాభదాయకము, శాశ్వత రెమ్యునరేషన్ కమిషన్, ప్రత్యేక నదుపాయము.

ఏజన్సీ వివరములకు ప్రధాన కార్యాలయమునకు వ్రాయుడు.

కుష్ఠు

బొల్లి, సెగ, నవాయి, మొదలైన సకల మేహములకు

గ్యారంటీ చికిత్స.

10 భాషలలో క్యాటలాగులు, యోగ్యతాపత్రములు ఉచితము

రెడ్డి అండ్ కో (రిజిస్టర్డు)

గోపాలపురము, తణుకు.

పిల్లలకు పెద్దలకు బలమిచ్చే
నిలుమినులు కాల్షియము గల
డిచేన్ వారి దివ్యౌషధము

ఆల్బా-సాంగ్

153 సైనప్ప నాయిక్ వీధి, పి.టి. మద్రాసు
తదితర ఏజంట్లు, దగ్గర అప్పిచోట్లా దొరుకును

చెవుడు

"చెవుడు పోగొట్టునది" చెవుడుగాని, చెవికిసంబంధించిన మరి యేజబ్బయినగాని పోగొట్టును. ఒక గొప్ప అద్భుతమైన క్రొత్తమందు. ఎంతకాలమునుండి ఉన్న చెవుడైనను, నిస్సంశయముగా పోవును చెవిటివారునస్వచ్ఛముగావిందురు చెవుడు కొంచెమైనను, ఎక్కువగా నున్నను, పూర్తి చెవుడైనను, తీరనిచెవుడైనను, జ్వరమువలనగాని, నరములబలహీనతవలనగాని గొంతునసవలన గాని, ముక్కుమరియే ఇతర అవయవములవల్లగాని కలిగిన చెవుడైనను అనుమానములేకుండ మానును చీముకారుటకూడ ఆగును. మరియు వినికిడిశక్తి శాశ్వతముగ నుండును ఈఔషధముచే వేనకువేలు చెవిటివారు బాగుగా విన గల్గుచున్నారు ధర రు 10 పోస్టేజి వేరు

ఏజంటు:—అప్పా అండు కంపెనీ, 286, చైనాబజారురోడ్డు, మద్రాసు.

సురజీములు వజ్రములు,

313, ఎస్ప్లనేడ్, మదరాసు.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, G. T. Madras.

కాంగ్రెసు ప్రచారం

నీడుదవోలు, నవంబరు 30: తల్లా ప్రగడ ప్రకాశరాయుడుగారి అధ్యక్షతను గత 28 న కొవ్వూరు తా. కాంగ్రెసు కార్యకర్త సమావేశం జరిగింది. అహింసా ఫౌజ్ సందేశములను విడుదల చేయాలి, కలకత్తా విద్యార్థులమీద లాఠీచార్జీ నెయ్యడం తుపాకుల్ని పేల్చడం అక్రమం అని తీర్మానించారు.దొంగవ్యాపారముచేస్తున్న వర్తకుల నిర్దాక్షిణ్య ప్రవర్తనను నిరసించిరి.

పత్తికొండలో ఈ 3 న తాలూకా కాంగ్రెస్ సమావేశం టి. లక్ష్మీనరసయ్య గారి అధ్యక్షతను జరిగింది. కలకత్తా బొంబాయి పట్టణాలలో విద్యార్థుల కాల్పుల విషయంలో సక్రమమైన నిష్పాక్షిక సంఘాన్ని ఏర్పరచి విచారణ జరపాలి అని తీర్మానించారు. పత్తికొండబోర్డు హైస్కూలులో ఎల్. టి. ఉపాధ్యాయులు తగినంతమంది లేరు పాఠాలు సరిగా జరగడంలేదు. విద్యార్థులకు కష్టంగాఉన్నది. ఉపాధ్యాయులను ఏర్పాటుచేసి విద్యార్థుల కష్టాలను తొలగించాలి అని జిల్లా బోర్డువారిని కోరారు.

గుంతకల్లునుండి బెజవాడకుపోయే ప్రయాణీకుల రైలుబళ్లలో ఒకదాన్ని యుద్ధపరిస్థితి వలన ఆపేశారు. యుద్ధవిరమణ అనంతరం నిల్చివబళ్లు చాలా పోతున్నవి. ఈ బండి పోవటంలేదు. దీన్ని నడిపించాలని ఎం. ఎస్. ఎం. రైలు కంపెనీవారిని కోరారు. కోస్తాజిల్లాలో తుపానువల్ల కలిగిన బీభత్సాలకు చింతిస్తూ తాలూకా ప్రజలను వారికి ద్రవ్యసహాయం చేయు విజ్ఞప్తి చేశారు.

పూనిమాంగారు గ్రామ వాస్తవ్యులు వి. వెంకటపతి నాయుడు, ఏ. గోపాలనాయుడు మున్నగువారు తిరుత్తణి తాలూకాలో సంచారం చేస్తున్నారు. కాంగ్రెసు ఆదేశాలను వివరిస్తున్నారు. పామలా సభ్యులను చేర్పిస్తున్నారు.

కామవరపు కోట గ్రామకాంగ్రెసు వారు బాలనాను పుల్లయ్యగారి అధ్యక్షతను సమావేశమైనారు. కొండూరిసూర్యనారాయణగారు అధ్యక్షులుగా, డా॥ నాగేశ్వరరావుగారు ప్రధాన కార్యదర్శిగా,కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. గడ్డిపట్లమూర్తిగారు కాంగ్రెసు కార్యక్రమాన్నిగూర్చి ప్రబోధించారు.

వెలుగోడు గ్రామంలో కాంగ్రెసు ఆఫీసు గత 30 న స్థాపింపబడింది. ఈ గ్రామం కమ్యూనిస్టులకు ప్రాబల్యంకలది. కాంగ్రెసుసభ్యులు విరివిగా చేరుతున్నారు. కాంగ్రెసు సంఘానికి ఎం. కృష్ణమాచార్యులుగారు అధ్యక్షులుగా, మస్లం రామిరెడ్డిగారు కార్యదర్శిగా కార్యవర్గం ఎన్నుకోబడింది.

కాంగ్రెస్ సందేశం

తెనాలి, డిశంబరు 5: దేశభక్త కొండవెంకటప్పయ్యగారు మారిస్ పేటలోని రణరంగచౌకులో జండా ప్రతిష్ఠాపన చేశారు. కట్లూరి చంద్రమౌళిగారి అధ్యక్షతను సభ జరిగింది. దేశభక్త కొండా వెంకటప్పయ్య, కె. రామలింగారెడ్డి, మొహమ్మద్ ఇస్మాయిల్ సాహెబ్, కొల్లా కాశీవిశ్వనాథం గారలు కాంగ్రెసు సందేశాన్ని ప్రబోధించారు. సభకు 4 వేల మంది వచ్చారు.

ప్రాథమిక సభ్యుల చేర్పింపు

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘం ప్రధాన కార్యదర్శి కళా వేంకటరావుగారు ఇలా తెలుపుతూన్నారు. కాంగ్రెసు సభ్యులను చేర్పించేగడువు ఈడిసంబరు 15 దాకా పొడిగించబడినదని ఇదివరకే తెలిపి ఉన్నాము. ఈలోగా శక్తివంచనలేకుండా కృషిచేసి వేలాదిగా సభ్యులను చేర్పించగోరిక. ఈ 25కు తమ జిల్లాలో చేరిన మొత్తం సభ్యుల సంఖ్యను, తాలూకాల వారీగా రాష్ట్రకాంగ్రెసు సంఘానికి రావలసిన కోటాను (అనగా ప్రతిసభ్యునకు అణా వాటాను) మా కార్యాలయానికి చేరునట్లుపంపాలి. ఆతేదీ దాటాక పంపే సొమ్ముకాని, సభ్యత్వం కాని అంగీకరింపబడవు. జిల్లా సంఘంలో కాంగ్రెసులో చేరిన సభ్యులపట్టికను తయారుచేసి 10-1-46 లోగా కార్యాలయానికి చేరేట్లు పంపాలి.

పట్టాభిగారి ఔదార్యం

తూర్పుకృష్ణాజిల్లా కాంగ్రెస్ సంఘం అధ్యక్షులు వల్లభనేని రామబ్రహ్మంగారు ఇలా తెలుపుతూన్నారు. డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య పంతులు గారు, 65-వ జన్మదినోత్సవ సందర్భంలో బహూకరణగా తమకువచ్చిన 65 లక్షల గజాల నూలు, తిరిగి దాని మూల్యమును భవన నిర్మాణానికి ఇచ్చారు. వారికి మా వందనములు.

పట్టాభి కాంగ్రెసు భవనానికి మా ఆఫీసుకు చేరిన మొత్తం రు 12625 లు. రెండు వేల పైచిలుకు ఇంకా వాగ్దానాలున్నవి. ఇది గాక యింకా 10 వేలయినా వసూలు చేయాలి.

జాతి నిర్మాణ పరిసరాలలో ఆయుర్వేదం ఒకటని మరవరాదు

రాష్ట్ర ఆయుర్వేద విద్యార్థి కాంగ్రెస్ మహాసభలో అధ్యక్షుని హెచ్చరిక

గుంటూరు, డిసెంబరు 7: ఆంధ్రరాష్ట్ర ఆయుర్వేద విద్యార్థి కాంగ్రెసు మహాసభ ఈ 5 న శ్రీరాముమోహన కళాశాల ఆవరణలో చెరకువాడ నరసింహంపంతులు గారి అధ్యక్షతను జరిగింది. కె. మన్నారయ్యగారూ, శారదా నికేతన విద్యార్థినులూ జాతీయగీతాలను పాడారు. రాష్ట్ర విద్యార్థి కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఏ. ఎస్. ఆర్. కృష్ణాగారు పతాకోత్సవం చేశారు. కోణార్క రామస్వామి చౌదరిగారు సభను ప్రారంభిస్తూ, భారత విజ్ఞానమును వివరించి చాలా గొప్పదీ పురాతనమైనదీ అన్నారు.

ఆయుర్వేద ఔన్నత్యమును గూర్చి చెబుతూ, పూర్వము వైద్యవిద్య నభ్యసించ ఆసియాఖండ విద్యార్థులు నాగార్జునుని విశ్వవిద్యాలయమందు శిక్షణపొందేవారు, నాగార్జునుడు చైనా మొదలగు దేశీయుల వైద్యకళాశాలల్లో ఉపన్యసించుటకు పిలువబడేవాడు. ఇప్పుడు మనము పాశ్చాత్య వ్యామోహములో పడి మన విద్యలన్నిటినీ మరచుచుంటిమని చెప్పారు. ఆయుర్వేదము అభివృద్ధి చెందవలెనన్న గాంధీజీ దగ్గిరికివెళ్లి దాని విశిష్టతను ఎరుకపరచి ఆయన ఆశీర్వచనాలను పొందాలి అని చెప్పారు. చెఱుకువాడ నరసింహం పంతులుగారు తమ అధ్యక్షోపన్యాసములో యుద్ధానంతరము భారతదేశములో జరగవలసిన పునర్నిర్మాణములో వైద్యం కూడా ఒకటి. గాంధీజీ నిర్మాణ కార్యక్రమములోని పదునైదు సూత్రాలలో ఆయుర్వేదోద్ధరణముకూడా ఒకటి. నేటి చిత్తవృత్తి మారి వైద్యుని యందు సంజ్ఞానము రావాలి. ధనార్జనను చేయుట తమవిద్యోక్తధర్మముగా వైద్యులు పాటించరాదు. జాతినిర్మాణ పరిసరాలలో ఆయుర్వేదము ఒకటిగా ఉన్నదను విషయము వైద్యులు మరవరాదు, అని హెచ్చరించారు. ఆయుర్వేద వైద్యులకు కొన్ని సలహాలను ఇచ్చారు. శిష్టాసుబ్రహ్మణ్యశాస్త్రిగారు ఆయుర్వేద అభివృద్ధినిగురించి మాట్లాడారు. విద్యార్థులందరూ విద్యార్థి కాంగ్రెసులోచేరి రైతు కూలీ ప్రజారాజ్యమును సాధించాలి అని ఉడుతూ వెంకటేశ్వర్లుగారు చెప్పారు.

పాకిస్థాన్ ఖండనసభ

చిత్తూరు, డిసెంబరు 5: డాక్టర్ జనాబ్ ఫజుల్‌హక్కుగారి అధ్యక్షతను నిన్న సభ జరిగింది. జాతీయ ముహమ్మదీయ నాయకులు జనాబ్ ఆలిబేగ్ బహదూర్ (చీరాల)గారు పాకిస్థాన్ సిద్ధాంతాలను ఖండించారు. ఎవరైనా లీగువారి పాకిస్థాన్ వలలోనే చిక్కుకుంటే నానా కష్టాల పాలవుతారు అని మహమ్మదీయ సోదరులకు హెచ్చరిక చేశారు. టి. కె. టి. టి. తాతాచార్యులుగారు ఉపన్యసించారు.

బియ్యం కరువు

చిత్తూరు, డిసెంబరు 7: మైసూరు రాష్ట్ర పరిహద్దులయిన పుంగనూరు తా. రామసముద్రం మొదలయిన గ్రామాలలోని ప్రజలకు బియ్యం దొరకటంలేదు. ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. అని తెలుస్తున్నది.

తుపాను బాధితులకు సహాయం

చిత్తూరు, డిసెంబరు 7: కోస్తాజిల్లాలలో తుపాను పీడితులకు సహాయానికి గాను చిత్తూరుజిల్లా కాంగ్రెసు సంఘము తరపున జిల్లాలోని కాంగ్రెసు సంఘాలవారు డబ్బు వసూలుచేశారు జిల్లా కాంగ్రెస్ సంఘాధ్యక్షులు ఆర్. బి. రామకృష్ణగాజులుగారు రిలీఫ్ కమిటీ కార్యదర్శి తెన్నేటి విశ్వనాథంగారికి ఆమొత్తం రూ 1500 పంపించారు. అని జిల్లా కాంగ్రెస్ సంఘ కార్యదర్శి కె. వరదాచార్యులు గారు తెలిపారు.

రాష్ట్ర గౌడ మహాజనసభ

ఆంధ్రరాష్ట్ర గౌడ మహాజన సంఘ కార్యవర్గసమావేశం ఏలూరులో ఈ 2 న జరిగింది. 3 వ రాష్ట్ర గౌడ మహాజనసభను రాజమండ్రిలో 1946 లో జనవరి చివరి వారంలో జరుప నిశ్చయించారు. అని అంకెం వెంకటపతిగారు తెలుపుతున్నారు.

అభినందన

విశాఖపట్నం, డిసెంబరు 4: పట్టణ కాంగ్రెసు సంఘం విద్యార్థి కాంగ్రెసు సంఘములవారు తెన్నేటి విశ్వనాథంగారి అధ్యక్షతను నిన్న సభచేశారు. న్యాయపతి నారాయణమూర్తిగారి విజయానికై పాటుపడిన విద్యార్థి కాంగ్రెసువారినీ, కాంగ్రెసు ప్రచారకులనూ వోటర్లనూ అభినందిస్తూ విశ్వనాథంగారుమాట్లాడారు.

వార్తావళి

సుకివాడలో జనాబ్ మహమ్మద్ జఫీరు సాహెబ్ గారు మ్యునిసిపల్ కౌన్సిలర్‌గా కీ॥ శే॥ తుమ్మల సీతారామబ్రహ్మంగారి స్థానానికి ఎన్నిక అయినారు.

• • •

కీ॥ శే॥ శ్రీపర్ రఘుపతి వెంకటరత్నం నాయుడుగారి స్మారకనిధికి పిఠాపురం మహారాజావారు 5 వేల రూపాయలను విరాళం ఇచ్చారు.

• • •

కాకినాడలో శ్రీరామదాసు మోటారు ట్రాన్స్‌పోర్ట్ లిమిటెడ్ వార్షికోత్సవం ఈ 1 జరిగింది. పౌర ప్రముఖులు పచ్చేశారు.

• • •

గుంటూరులో పట్టణ మెడికల్ క్లబ్ ఎన్నికలు ఈ 1 న జరిగినవి. రావు వెంకటరావుగారు అధ్యక్షులుగా, గణేశ్వరరావు, సి. హనుమంతరావుగారలు కార్యవర్గులుగా ఎన్నిక అయినారు.

• • •

తిరుపతి కళాభివృద్ధి సంఘంవారు పి. వి. రామానుజస్వామిగారి అధ్యక్షతను సభ చేశారు. డాక్టర్ కున్హన్ రాజాగారు రాష్ట్రభాషలను వృద్ధిచేయాలిన అవసరాన్ని గూర్చి మాట్లాడారు.

• • •

విజయనగరంలో వచ్చే జనవరిలో ఆంధ్ర బాక్సింగ్ క్లబ్ ప్రారంభం కానున్నదని తెలుస్తున్నది.

• • •

ఆంధ్రరాష్ట్ర రజక సేవాసంఘ మహాసభ తెనాలిలో ఈ 30 న జరపటానికి మల్లంపల్లి కోటయ్యగారు అధ్యక్షులుగా ఆహ్వానసంఘం ఏర్పడింది.

• • •

కంకిపాడులోనూ, పమటి లంకలోనూ రాజకీయ శిక్షణతరగతులు ఈనెలలో ప్రారంభించబడుతవని తెలుస్తున్నది.

• • •

గుడివాడలో ఈ 2 న ధన్వంతరీ పూజ జరిగింది. గుడిపూడి నరసింహాచార్యులుగారి అధ్యక్షతను సభ జరిగింది. తాలూకా ఆయుర్వేద కాంగ్రెసు సంఘాన్ని స్థాపించటానికి తీర్మానించారు.

• • •

బలిజేపల్లి రామచంద్రరావుగారి అధ్యక్షతను ఈ 1 న గోపవరంలో సభ జరిగింది. తల్లాప్రగడ ప్రకాశరాయుడుగారు మున్నగువారు కాంగ్రెసు సందేశాన్ని ప్రచారంచేశారు.

• • •

విశాఖజిల్లా అయిదవ గ్రంథాలయ మహాసభ అనకాపల్లి తాలూకా దోసూరులో వేపాడ భీమశంకరంగారి అధ్యక్షతను జరిగింది.

• • •

బెజవాడ తిలక్‌నగర కాంగ్రెసుసంఘ సమావేశ, అయ్యదేవర కాళేశ్వరరావుగారి అధ్యక్షతను జరిగింది. కాకుమాను లక్ష్మణ్యగారు అధ్యక్షులుగా, రాయబాబు నాగేశ్వరరావుగారు కార్యదర్శిగా కార్యవర్గం ఎన్నుకోబడింది.

• • •

కృష్ణాజిల్లా రాడికల్‌పార్టీ సర్వసమావేశం ఈ 1 న గుడివాడలో పెమ్మరాజు వెంకట్రావుగారి అధ్యక్షతను జరిగింది.

• • •

మార్కాపురంలో విద్యార్థి కాంగ్రెస్ వారు ఎస్. కాసుమియ్యగారి అధ్యక్షతను ఈ సమావేశమైనారు. ఎం. రంగారెడ్డిగారు అధ్యక్షులుగా, పి. నారాయణరెడ్డిగారు కార్యదర్శిగా కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

• • •

కాకినాడలో ఈ 1 న ఎం.వి. శాస్త్రిగారి అధ్యక్షతను తూ. గో. జిల్లా వయోజన వోటింగు హక్కు మహాసభజరిగింది.

• • •

మార్కాపురం స్లేట్ ఫాక్టరర్స్ సంఘానికి వి. సి. అబ్బురయ్యగారు అధ్యక్షులుగా ఆర్. ఎస్. రాజశేఖరరావుగారు కార్యదర్శిగానూ ఎన్నుకోబడినారు.

• • •

కరపలో కొత్త శ్యామలకామశాస్త్రిగారు గత 30 న సీతారాములకు కల్యాణ పట్టాభిషేకాలు జరిపారు. ఉప్పలూరి రామయోగన్నగారి అధ్యక్షతను సభ జరిగింది.

• • •

ఏలూరులో ఈ 2 న కలిదిండి బంగారు రాజుగారి అధ్యక్షతను ప. గో. మండలికోపాధ్యాయుల పండిత పరిషదుపసంఘ కార్యవర్గ సమావేశం జరిగింది. వార్షిక మహాసభ భీమవరంలో జరపటానికి తీర్మానించారు.

* * *

మంగళగిరి చేనేత విద్యాలయములో ఈ 1 న విశ్వనాథ సత్యనారాయణ, కాటూరి వెంకటేశ్వరరావు, ఏటుకూరి వెంకటనరసయ్యగారలు సాహిత్యాన్ని గూర్చి ఉపన్యసించారు. ఈ 2 న గొట్టిపాటి బ్రహ్మయ్య, గొట్రెపాటి వెంకటసుబ్బయ్యగార్లు రాజకీయ విషయాలపై ఉపన్యసించారు.

తిరుపతిలోని వెంకటేశ్వర ఓరియంటల్ ఇన్‌స్టిట్యూట్సు సలహాసంఘ సమావేశం ఈ 2 న వి. రఘునాథరెడ్డిగారి అధ్యక్షతను జరిగింది. ఇన్‌స్టిట్యూటుచే తయారుచేయబడిన కొన్ని పుస్తకాలను అచ్చువేయటం ఇవ్వాలని దేవస్థానం కమిటీవారికి సిఫారసుచేశారు.

* * *

కాకినాడలో ఈ 2 న బచ్చు వెంకటచలంగారి అధ్యక్షతను తూ. గో. జిల్లా మిల్లు యజమానుల సంఘసభ సమావేశం జరిగింది.

* * *

పల్లూరి వెంకటరాజుగారు అధ్యక్షులుగా, పెనుపోతుల సూర్యనారాయణరావుగారు కార్యదర్శిగా కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

* * *

ఏలూరులో ఈ 2 న ధన్వంతరీజయంతి సందర్భంలో డాక్టర్ ఎస్. నరసింహాచార్యులుగారి అధ్యక్షతను సభ జరిగింది. ఆయుర్వేద ప్రాముఖ్యాన్నిగూర్చి ఉపన్యాసాలు జరిగినవి.

అద్దంకిలో ఫిర్కా ఆయుర్వేద వైద్యమండలివారు నీలాల రామనాథ కాటేశ్వరరావుగారి అధ్యక్షతను ధన్వంతరీ జయంతి జరిపారు.

* * *

శ్రీకాకుళంలో విద్యకోసం లండన్ పోయిన్న రొక్కం రామభద్రంగారికి దుగ్గేటి ముసిందరావుగారు విందుచేశారు.

మేదరాయిలో ఈ 4 న బలుసు పశ్వేశ్వరరావుగారి అధ్యక్షతను సభ జరిగింది. ఈకుపుగంటి శివమూర్తి, భూపతి, రామమూర్తిగార్లు రాజకీయాలనుగూర్చి ఉపన్యసించారు.

నిజాంరాష్ట్ర ఆంధ్రసారస్వత పరిషత్తు

రామగిరిలో ఈ 14, 15, 16 లలో పై పరిషత్తు సభలు జరుగుతవి. లోక నందిశంకరనారాయణరావుగారు అధ్యక్షత వహిస్తారు.

6 SHOT REVOLVERS
NO LICENCE REQUIRED
AUTOMATIC REPEATER

6 గుండ్ల రివాల్వర్లు

లైసెన్సులేదు, ఆటోమాటిక్ రిపీటర్

దొంగలు, క్రూరమృగాలను వెదిరించే ఆటోమటిక్ రిపీటరు. ఆరుగుండ్ల ప్రేల్చి. నిజమైన రివాల్వరంత శబ్దంయిచ్చును. నిప్పురవ్వలుగూడ చేచును. క్రూరమృగాలు పక్షులను వెదిరించవచ్చును. లైసెన్సు అవసరం లేదు. ఖరీదు నెం. 7777 రు 6-8; 35 గుండ్లు ఉచితము. నెం. 8888 రు 7-13 లు 45 గుండ్లు ఉచితము. నెం. 9999 రు 8-12; 55 గుండ్లు ఉచితము. 400 గుండ్లు రు5/- ఆయిల్ రు1-4 పోస్టేజివేరు. పైనతెలిపినవి యుద్ధంయుండు దరలు. 5 (2-57)
ALLIED TRADERS LTD., (A.P.M)LAHORE

బియ్యం, పిండిమిల్లు యజమానులారా
యెమెరీ వాడుకదారు అందరికి
"అలిరాక్సు" సింతెటిక్ యెమెరీ
"అలిరాక్సు" సరియైన యెమెరీ

"అలిరాక్సు" నష్టయి డిపార్టుమెంటువారిచేతను, ఇండియన్ రైల్వేలచేతను, పైమానికశాఖచేతను ఆమోదింపబడి కొనబడుచున్నది. తయారుచేయువారు:
THE SHEVROY BAUXITE PRODUCTS CO., Ltd., Yercaud P. O.
ఇతర వివరములకు:—
M/s. GORDON WOODROFFE & CO., (Madras) Ltd.,
Post Box No .42. MADRAS.

SONAL సోనాల్

గజ్జి, పక్కులు, యెగ్జిమ, మొటిమలు తదితర చర్మవ్యాధులకు బాగాపనిచేయును.

ఏజంటు
T. N. C. NAGALINGAM PILLAI & SONS,
CHEMISTS, MADURA.

BIO-SARASA బయోసరస | రక్తమును శుద్ధిపరచు టానిక్.

నిదర్శనాలు చూడడం ఆరోగ్యానికి భంగం. డబ్బు దండగ. జలుబు దగ్గులకు అమోఘ నివారిణి టుసనాల్ అనేక మంది యీ మందును వాడి సులభముగా రోగవిముక్తులైనారు. వీరి సలహాను అనుసరించండి.

AAA 290

దారుణ వృద్ధిపొందు ధరల నరికట్టుము

వృథా ఖర్చు చేయుకుము

పనిచేయునప్పుడు ఇవుడే నిలువచేయుము

నెలకు పెట్టుబడి మార్జిములో ప్రశస్తమైనదు ఇన్‌స్యూరెన్స్, కోఆపరేటివ్ సొసైటీలు, సేవింగ్స్ బ్యాంకు ఎక్కౌంట్లు, పోస్టు ఆఫీస్ సేవింగ్స్ బ్యాంకు ఎక్కౌంట్లు.—అన్నిటికన్నా మంచివి—సేవింగ్స్ సర్టిఫికేట్లు. మరియు ప్రభుత్వపు బుణాలు.

ఇండియా గవర్నమెంటువారి సైనింగ్స్ డిపార్టుమెంటుచే ప్రచురింపబడినది.